19వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
గురువారం 27 నవంబరు 2025 పేజీలు 8

# ప్రపంచ దేశాలకు ఆదర్శం 'భారత రాజ్యాంగం'

### ఒంగోలులో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సంబరాలు

### డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కలెక్టర్ పి.రాజాబాబు, ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు నగరంలోని హెచ్‌సిఎం సెంటర్ వద్ద గల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు, నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ షేక్ రియాజ్, ఎపి మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు మీడియాతో మాట్లాడుతూ ఈ రోజు భారతీయులంతా గర్వపడే రోజున్నారు. దేశ పౌరులకు న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వాలను అందిస్తూ రాజ్యాంగాన్ని ఆమోదించి నేటికి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. బ్రిటీష్ వారు మన భారత దేశాన్ని వదిలి వెళ్ళిన తరువాత మనం స్వయంగా పరిపాలన సాగించుకోవడానికి మనకంటూ ఒక రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం జరిగిందన్నారు. అత్యున్నత రాజ్యాంగం గొప్పదనం ప్రతీఒక్కరికీ తెలియాలన్న ఉద్దేశంతో నవంబరు 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతీఏటా ఘనంగా నిర్వహించడం జరుగుతోందని చెప్పారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ భారత రాజ్యాంగానికి ఆమోదం తెలిపింది. అందుకే నవంబర్ 26న ప్రతి సంవత్సరం రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎస్సి కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మానాయక్, కమిషనర్ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఆదెన్న, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిధులు నీలం నాగేంద్ర, బిల్లా వసంతయ్య, పెద్దిపోగు కోటేశ్వరరావు, రఘురామ్ పాల్గొన్నారు.





# కొలలపూడి-కొణికి గ్రామాల్లో రెండు కొత్త సబ్‌స్టేషన్లు మంజూరు

### ఎమ్మెల్యే ఏలూరి కృషితో నూతన నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

### సీఎం చంద్రబాబు, మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు కృతజ్ఞతలు



పర్చూరు, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి, నిరంతర పర్యవేక్షణ ఫలితంగా రెండు కొత్త విద్యుత్ సబ్‌స్టేషన్ల మంజూరయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం నూతన సబ్ స్టేషనులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొలలపూడిబిబొల్లాపల్లి మధ్య ఒక సబ్ స్టేషన్, కొణికి పరిధిలో పలు గ్రామాలలో గత కొన్నేళ్లుగా తీవ్ర విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్నారు. లో వోల్టేజ్ సమస్య తరచూ జరిగే విద్యుత్ అంతరాయాలు, వ్యవసాయ బోర్ల నీటి సరఫరా ,ట్రాన్స్‌ఫార్మర్లు తరచూ కాలిపోవడం, పెరుగుతున్న జనాభా, వ్యవసాయ అవసరాలను తీర్చడంలో ప్రస్తుత లైన్ సామర్థ్యం సరిపోకపోవడంతో ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేకంగా ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఏలూరి చొరవతో ప్రభుత్వం వెంటనే స్పందిస్తూ రెండు సబ్ స్టేషన్లకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. నూతన సబ్ స్టేషన్లతో రైతులకు భారీ ప్రయోజనం చేకూరనుంది. ప్రత్యేకంగా పరిశ్రమలకు రైతులకు మేలు కలుగనుంది.

**సీఎం చంద్రబాబు, మంత్రి గొట్టిపాటికి కృతజ్ఞతలు**

కొలలపూడి, కొణికి గ్రామాల పరిధిలో విద్యుత్ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందడుగు వేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లకు ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.





ఢిల్లీలోని పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.



# విద్యార్థులకు మరిన్ని మెరుగైన వసతులు

### జడ్పీ హైస్కూలులో డైనింగ్ హాలుకు శంకుస్థాపనలో ఎమ్మెల్యే దామచర్ల

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూలులో డైనింగ్ హాలుకు ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ శంకుస్థాపన బుధవారం చేశారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడానికి ఇబ్బంది లేకుండా డైనింగ్ హాలు ఏర్పాటు చేస్తున్నట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుకు ఆటంకం లేకుండా చూడాలని అలాగే భోజనం చేసే సమయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా డైనింగ్ హాలు నిర్మాణం ఆనందంగా ఉందని దీనికి సహకరించిన దాతలకు అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి చక్కని అవకాశాల్ని వినియోగించుకొని విద్యను ముందు కొనసాగించాలని తెలియజేశారు. రాజ్యాంగ దినం దినోత్సవం సందర్భంగా మాక్ ఓటింగ్ హైస్కూలులో ఏర్పాటు చేయడం జరిగిందని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగాయని తెలియజేశారు.

# హోం మంత్రిగా అదరగొట్టిన గిద్దలూరు జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని

### ప్రశంసల జల్లు కురిపించిన సీఎం చంద్రబాబు

సూర్యప్రతినిధి, ఒంగోలు



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మాక్ అసెంబ్లీలో గిద్దలూరు జిల్లా బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి రమ్య అద్భుత ప్రతిభను ప్రదర్శించింది. ఎన్నికైన ప్రతినిధుల తరహాలో విద్యార్థులు దేశపాలనా వ్యవస్థను అర్థం చేసుకోవడం, తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం కోసమే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించింది. ఈ సందర్భంలో హోం మంత్రిత్వశాఖ పాత్రలో రమ్య పాల్గొని, సభలో అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను స్పష్టంగా, ధైర్యంగా వివరించింది. విద్యార్థి రమ్య ఇచ్చిన సమాధానాలు, ఆమె మాట్లాడిన తీరు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను చూసి సిఎం చంద్రబాబు నాయుడు సైతం ప్రశంసలు వెల్లువెత్తించారు. విద్యార్థులు దేశ పరిపాలనపై ఆసక్తి చూపడం సంతోషకరమని, భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.



కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖా మంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్‌ను ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి.

# లేబర్ కోడ్.. నల్లచట్టాలను రద్దు చేయాల్సిందే

### సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల పిలుపు

### ఒంగోలులో భారీ బైక్ ర్యాలీ, కలెక్టరేట్ ధర్నా



8 లో...

# మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తాం: కలెక్టర్



వేమూరు, మేజర్‌న్యూస్: రైతులు తమ పండించిన పంటలను రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరలకు ధాన్యాన్ని అమ్ముకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు బుధవారం వేమూరు నియోజక వర్గంలోని చుండూరు. జంపని, కొల్లూరు రైతు సేవా కేంద్రాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు జరుగుతున్న విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జంపని కొనుగోలు కేంద్రం ద్వారా కొనుగోలు జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు, ధాన్యం కొనుగోలుకు సంబంధించి రైతు పక్షంగా ఇబ్బందులు ఉన్నాయా అంటూ రైతులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా రైతులు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ప్రభుత్వం 17.5 తేమశాతం ఉండేవిధంగా చూడాలన్నారని అయితే వాతావరణ పరిస్థితులు దృష్ట్యా గత ఏడాది మాదిరిగా తేమ శాతాన్ని 22న శాతం ఉన్న తరుగు తీసివేసి కొనుగోలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తక్కువ ధరలకు అమ్ముకోవద్దని ప్రభుత్వం మద్దతు ధరకు మాత్రమే కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని సూచించారు. బాపట్ల జిల్లా వ్యాప్తంగా 167 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని దీని ద్వారా రెండు లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రైతులు ఆందోళన పడి పంటలను ప్రైవేటు మార్కెట్లకు అమ్ముకోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే గిట్టుబాటు ధరలకు తమ పంటలను అమ్ముకోవాలని రైతులకు సూచించారు. ఆయనతోపాటు రేపల్లె ఏడీఏ లక్ష్మి,తహ సిల్దారు సుశీల,ఎంపీడీవో రవికుమార్, మండల వ్యవసాయ అధికారి ప్రేమ్ సాగర్,ఆర్ ఎస్ కె సిబ్బంది ఉన్నారు.

## యూటిఎఫ్ మండల శాఖ నూతన కార్యవర్గం




నిజాంపట్నం, మేజర్‌న్యూస్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యుటిఎఫ్ యూనియన్ ముందంజలో ఉంటుందని రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్. బాపయ్య అన్నారు. మంగళవారం రాత్రి యుటిఎఫ్ నిజాంపట్నం మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొలసాని శివశంకర్ ఎన్నికల అధికారిగా సిహెచ్. బాపయ్య అధ్యక్షతనలో కార్యక్రమం నిర్వహించారు. నిజాంపట్నం మండల యూటీఎఫ్ నూతన అధ్యక్షులుగా వై. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. గణేష్ రావులను ఎన్నుకున్నారు. ఇంకా గౌరవ అధక్షులు, సహాధ్యక్షులు, కోశాధికారి, మహిళా కార్యదర్శి, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిలర్ను, సమాచార అధికార ప్రతినిధి, ఆడిట్ కమిటీ కన్వీనర్, సి పి ఎస్ కమిటీ, మహిళా కమిటీ, గౌరవ సలహాదారులు, యుటిఎఫ్ నిజాంపట్నం మండల శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటు చేశామని బాపయ్య బుధవారం తెలియజేశారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, ఏం ఈ ఓ 2 శేష గోపాలం, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాము కొలసాని, ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్, మండలంలోని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## ఇల్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలి



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఇళ్ల స్థలం ఉండి ఇల్లు లేని వాళ్లు ఈనెల 30వ తేదీ లోపు సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 2024-2029 ఆవాస్ ప్లస్ హౌసింగ్ సర్వే జరుగుతుంది. రాబోయే నాలుగు సంవత్సరాల పాటు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణ పథకాలకు అర్హులు అయి ఉండాలి అంటే ఈ సర్వేలో నమోదు చేసుకొని ఉండాలి అని ఆయన తెలిపారు. అలా నమోదు చేసుకొని వారికి 2029 వ సంవత్సరం వరకు ఎలాంటి గృహ నిర్మాణ పథకాల వర్తించవు అని ఆయన అన్నారు. కావున పక్కా గృహములు లేని లబ్ధిదారులను ఈ సర్వేలో రిజిస్ట్రేషన్ చేయించుకునే విధంగా మండలంలోని నాయకులు కార్యకర్తలు చూడవలసిందిగా ఆయన కోరారు.



## ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం వేడుకలు

కురిచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కురిచేడులో రాజ్యాంగ ఆమోది దినోత్సవ వేడుకలను ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు కంభంపాటి ప్రశాంత్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురిచేడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కంభంపాటి జోసెఫ్ మాదిగ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేడు రాజ్యాంగ దినోత్సవం ఆమోదం పొంది 75 యేళ్లు దాటింది. ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగ సంఘం మాజీ మండల అధ్యక్షుడు కంభంపాటి రమేష్, ఉద్యోగ సంఘ నాయకులు కోలా రత్నం, డి.విజయరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు గండి యోహాన్, నూనె హారోహన్, మాదిగ విద్యార్థి నాయకులు మాడుగుల ఇస్సాకు, కంభంపాటి మేతీష్యుల, నంబూరి బాబు, జీలగ అంజయ్య, జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం




అద్దంకి మేజర్‌న్యూస్: వైసీపీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం వేడుకలు అద్దంకి పట్టణంలోని బంగ్లా రోడ్డు వద్ద బుధవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇంచార్జ్ చింతలపూడి అశోక్ కుమార్ హాజర య్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఈరోజు అత్యున్నతమైన రోజని అన్నారు. భారత రాజ్యాంగానికి ఎంతో గౌరవం ఉందనీ, ప్రపంచంలోనే అత్యంత విలువైన రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారనీ అన్నారు. కార్యక్రమంలో పార్టీ అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పైనుండి బైక్‌తో పడి యువకుడి దుర్మరణం



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారి బ్రిడ్జిపై ఓ యువకుడు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు బైకుతో సహా కిందపడి దుర్మరణం చెందాడు. ఈ ఘటన వాడరేవు పిడుగురాళ్ల జాతీయ రహదారి లోనీ ఈపురుపాలెం కాలువ వంతెన వద్ద నిర్మాణంలో ఉన్న ఆర్ ఓ బి బ్రిడ్జి వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగింది. అందిన వివరాలు మేరకు.. బాపట్ల మండలం, దానయపేట గ్రామంకు చెందిన మత్స్యకారుడు రాసిపల్లి కోదండ కుమారుడు రాసి పల్లి మోషే (25) చేపల వేట చేస్తూ తన కుటుంబానికి ఆధరవుగా ఉన్నాడు. అయితే మోష్ అప్పటి వరకు దానయపేటలో ఉన్నప్పటికీ పల్సర్ ద్విచక్ర వాహనం పై జాతీయ రహదారి పై ఏపీ మోడల్ స్కూల్లో వైపుగా ప్రయాణిస్తూ నిర్మాణం పూర్తి కానీ ఆర్ ఓ బి పైకి దుసుకెళ్లాడు. అయితే ఆ సమయంలో అక్కడ ప్రమాద హెచ్చరికలు బోర్డులు, విద్యుత్ లైట్లు వంటివి ఏమి లేకపోవటంతో ప్రమాదవశాత్తు బ్రిడ్జి పై నుండి ద్విచక్ర వాహనంతో సహా ఒక్కసారిగా కింద పడిపోయి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం గమనించిన స్థాని కులు వెంటనే రెండో పట్టణ పోలీసులకు సమా చారం అందించారు. దీంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న రెండవ పట్టణ సీఐ నాగభూషణం మృతదేహాన్ని పరి శీలించారు. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా వైద్యశాలకు తరలించారు. జరిగిన ఘటనపై దర్యాప్తు చేపట్టారు.

### హైవే అధికారులే బాధ్యత వహించాలి

జాతీయ రహదారి బ్రిడ్జి నిర్మాణంలో ఉన్నప్పుడు సరైన హెచ్చరిక బోర్డులు, సూచనలు లేకపోవడంతో బైక్ అదుపుతప్పి నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి అంచును ఢీకొని పక్కనున్న లోతైన ప్రాంతంలోకి పడిపోయి తీవ్రగాయాల కారణంగా ఆయన అక్కడికక్కడే మరణించాడని దీనికి తమకుమారుడు మృతి చెందాడని దీనికి హైవే అధికారులు పూర్తి బాధ్యత వహించాలని మృతుడు కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు. మృతుడి కుటుంబ సభ్యులు హైవే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపించారు. నిర్మాణ ప్రాంతంలో ఎలాంటి జాగ్రత్త సూచనలు లేవని, బాధ్యులపై చర్యలు తీసుకొని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## బొడ్రాయి వేడుకలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి మేరుగ



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట గ్రామంలో ఈనెల 22 నుంచి 26 వరకు అనగా బుధవారం వరకు జరిగే శ్రీ సీతాలాంబ (నాభిశిల) బొడ్డురాయి, పోలేరమ్మ, నాంచారమ్మ, నాగదేవత, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో భాగంగా, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు దర్శి శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ మాజీ మంత్రివర్యులు సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మేరుగు నాగార్జున ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వైస్సార్సీపీ నాయ కులు కత్తినేని విజయ భరత్ రెడ్డి , కత్తినేని చెంచురామిరెడ్డి , నాగేశ్వర్ రెడ్డి, కత్తినేని శ్రీనివాస రెడ్డి , రావూరి శ్రీనివాస్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి , గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి మాస్టర్, స్టేట్ వైసిపి మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్వతంత్ర భారతదేశం రాజ్యాంగమును ఆమోదించిన రోజుగా భారత రాజ్యాంగ దినోత్సవంగా నవంబర్ 26వ తేదీన ప్రతి సంవత్సరం జరుపుకుంటాము. ఈ సందర్భంగా గిద్దలూరు కోర్టుల ప్రాంగణంలో మండల న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సు నందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ.ఓంకార్ మాట్లాడుతూ భారత దేశంలోని పౌరులందరికీ రాజ్యాంగము ద్వారానే హక్కులు ఏర్పడ్డాయని, ప్రజలందరూ రాజ్యాంగము ప్రకారమే నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో గిద్దలూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పి.ఎన్.శేషశయనారెడ్డి, ఉపాధ్యక్షులు బి.ప్రకాష్, ప్రధాన కార్యదర్శి ఏ.తిరుమల ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు వి.వి.రామిరెడ్డి, పి.రాజశేఖర్ రెడ్డి, ప్యానల్ న్యాయవాదులు సిహెచ్ పోలయ్య, కె.రవి ప్రకా ష్ బాబు, జూనియర్ న్యాయవాదులు వి.వి.ఎన్. సుధీర్ కుమార్, పి.బాలకృష్ణ, కక్షిదారులు పాల్గొన్నారు. చివరిలో భారత రాజ్యాంగ ప్రవేశికను అందరిచేత ప్రమాణం చేయించారు.



## వధువును ఆశీర్వదించిన కరణం వెంకటేష్

చీరాల , మేజర్‌న్యూస్: చీరాల మండలం పేరాలలో నివాసముంటున్న ఆతిన శ్రీనివాసరావు, వెంకటేశ్వరమ్మ దంపతుల కుమార్తె రాజేశ్వరి వివాహం బుధవారం జరగనుండగా నివాసానికి వెళ్లి నవ వధువును చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కారణం వెంకటేష్ ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాలో నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## మద్దతు ధరకే వరి ధాన్యం అమ్ముకోవాలి

నగరం, మేజర్‌న్యూస్: రైతులు వరి ధాన్యం మద్దతు ధరకు ప్రభుత్వానికే అమ్ముకోవాలని, దళారులను నమ్మి తక్కువ ధరకు తమ పంటను అమ్ముకోవద్దని స్థానిక మండల వ్యవసాయాధికారి వేమూరి రమేష్‌బాబు హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని మంత్రిపాలెం, అల్లపర్రు గ్రామాల్లో నిర్వహించిన రైతన్న మీ కోసంలో భాగంగా పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సర్వేలో రైతులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. అర్హత వున్న రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమకానివారు రైతు సేవా కేంద్రంలో తమ వివరాలు అందజేయాలన్నారు. తొలుత మంత్రి పాలెంలో తెగుళ్ళు ఆశించిన వరి పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఇఓ వరప్రసాద్, విఆర్ఓ పి. చిట్టిబాబు, రైతులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ దేశానికి దిశా నిర్దేశం

రేపల్లె, మేజర్‌న్యూస్:భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి అందించిన రాజ్యాంగం ఎంతో విలువైనదని పట్టణ ఎస్సై రాజశేఖర్ అన్నారు బుధవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

యర్రగొండపాలెం, మేజర్ న్యూస్: పచ్చిమ-ప్రకాశం ప్రాంత ప్రజల ఎన్నేళ్ల కల నిజమైంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం మార్కాపురాన్ని కొత్త జిల్లాగా ప్రకటిస్తూ ఆమోదం తెలపడం తో పచ్చిమ ప్రాంతవ్యాప్తంగా ఆనందో త్సాహాలు వెల్లివిరిశాయి. ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీని నిలబెట్టు కుంటూ అభివృద్ధి పట్ల ప్రభుత్వ కట్టు బాటు మరోసారి నిరూపితమైంది. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ యర్రగొండ పాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యా లయంలో బుధవారం ఘనంగా సిఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.



అనంతరం ఎరీక్షన్ బాబు మాట్లాడుతూ కొత్తజిల్లా ప్రకటనతో యర్ర గొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల మండలాల్లో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ నిర్ణయం పచ్చిమ ప్రకాశం ప్రాంత అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని స్థానికులు అభిప్రాయపడ్డారు. యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరీక్షన్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, యర్రగొండ పాలెం మండల అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి, పుల్లలచెరువు మండల అధ్యక్షుడు పోట్ల గోవిందు, త్రిపురాంతకం మండల అధ్యక్షుడు మేకల వలరాజు యాదవ్, దోర్నాల మండల అధ్యక్షుడు షేక్ మాబు,నాయకులు మహేష్ నాయుడు , కోటయ్య, శనగ నారాయణ రెడ్డి, పయ్యావుల ప్రసాద్,బోగోలు వెంకట సుబ్బారెడ్డి తదితర టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

మార్కాపురం, మేజర్న్యూస్: స్థానిక ప్రెస్ క్లబ్ నందు బిజెపి, మార్కాపురం జిల్లా పోరాట కమిటీ నాయకుల ఆధ్వర్యంలో మార్కాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బిజెపిజిల్లా మాజీ అధ్యక్షులు శిరసనగండ్ల శ్రీనివాసులు, మార్కాపురం జిల్లా పోరాట కమిటీ అధ్యక్షులు పివి కృష్ణారావు కార్యదర్శి కంభం వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయ కులు పోరాట కమిటీ సభ్యులు పాల్గొని చంద్రబాబు చిత్రపటానికి పాలా భిషేకం చేశారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేతృ త్వంలో క్యాబినెట్లో ఆమోదం తెలపడం ద్వారా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి సీనియర్ నాయకులు పివి కృష్ణారావు మాట్లాడుతూ ఎమ్మెల్యే



కందుల నారాయణరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్తో పాటు వివిధ ప్రజాసంఘాలు పాత్రికే యులు, ప్రతి ఒక్కరూ ఉద్యమాలు చేయడం ద్వారానే ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు శాసనాల సరోజిని, షేక్ షబానా, గ్రందే సత్యం పాదర్తి ఆంజనేయులు, సతీష్, శ్రీకాంత్, తదితర బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## 'నిఖిల్ జ్యువెలరీస్' గోల్డ్ షాప్ ప్రారంభం

చీమకుర్తి, మేజర్న్యూస్: చీమకుర్తిలోని మెయిన్ రోడ్లో "చలువాది'స్ నిఖిల్ జువెలర్స్" గోల్డ్ షాప్ను బుధవారం ప్రముఖ వైద్యులు, చీమకుర్తి పట్టణాభివృద్ధి కమిటీ అధ్యక్షులు డాక్టర్. బి.జవహర్, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు, ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చదవాలి బదరి నారాయణ, మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణయ్య, ప్రారంభించారు. నూతన వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు నూనె వెంకటసుబ్రహ్మణ్యం, శిద్దా సురేష్, గోగినేని వెంకటేశ్వర్లు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కె.ఏడు కొండలు,మాజీ అధ్యక్షుడు శిద్దా సుధాకర్, నూనె హేమ సుందరం,ఆలపాటి నరసింహారావు, నూనె శివ నాగేశ్వరరావు, వడ్డీ కాసులు తదితరులు పాల్గొన్నారు.

## లింకా బుక్కులో స్థానం పొందిన వెల్లలచెరువు వాసి

సంతమాగులూరు మేజర్న్యూస్: హైదరాబాద్ సరూర్ నగర్లోని ఇండోర్ స్టేడియంలో విజన్ మార్షల్



ఆర్ట్స్ కరాటే అకాడమీ నిర్వహించిన పోటీలలో వెల్లలచెరువు వాసి గంటనపాటి అఖిల్ లింకా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో స్థానం సాధించాడు. గతం లో ఉన్న 7లక్షల 86400 కిక్స్ రికార్డులు బద్దలు కొట్టి అఖిల్ ఎనిమిది లక్షల 86,400. కిక్స్ కొట్టి ప్రపంచ రికార్డు నెలకొల్పాడు ప్రస్తుతం అఖిల్ సుమన్ షాట్ కన్ అకాడమీ. వైస్ ప్రెసిడెంట్గా ఉన్నారు. ఈ విజయంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**మండల టిడిపి అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు**



చీమకుర్తి, మేజర్న్యూస్: రైతుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తి మండలంలో పి.నాయుడు పాలెం గ్రామ సచివాలయంలో "రైతన్న మీకోసం" కార్యక్రమాన్ని మండల పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మండల కార్యదర్శి ఇస్తర్ల ఏడుకొండలు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో చెరువు ప్రసిడెంట్ అలుగుండ్ల శ్రీనివాసరెడ్డి, మోహన్రెడ్డి, చలపతిరెడ్డి మాజీ సర్పంచ్ రోశయ్య, యువత అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మరియు రైతులు ,విస్తరణ అధికారులు, వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారి నారప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో 'రైతన్న మీకోసం'

టంగుటూరు, మేజర్న్యూస్: మండలంలోని కందులూరు, యం.నిడమనూరు, పొందూరు గ్రామాలలో బుధవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ రత్న మంజుల పాల్గొని మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాలలో రైతులు రాజులు చేసే ఉద్దేశంలో భాగంగా ప్రభుత్వం ఐదు సూత్రాలను ప్రవేశపెట్టిందన్నారు. మండల వ్యవసాయ అధి కారి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న రైతులు ఈ కార్యక్రమంలో తగు సూచనలు, సలహాలు ఇచ్చిన ఎడల దాని ఆధారంగా గ్రామాల వారిగా కార్య చరణ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ఉద్దేశమని రైతులకు తెలిపారు. ఆత్మ బిటీయం కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది భరత్, భాస్కర్, కందులూరు పశుసంవర్ధక శాఖ సహాయకులు శేఖర్, సచివాలయం టీం సభ్యులు పాల్గొన్నారు.

## సన్షైన్ స్కూలులో భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



పొదిలి, మేజర్న్యూస్: స్థానిక సన్షైన్ పాఠశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులచే రాజ్యాంగ ప్రతిజ్ఞన చేశారు. కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ బాదం. పద్మజ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగన్ని జరుపుకుంటున్నామని అంబేద్కర్ గారి గొప్పగా తనాన్ని తెలియచేశారు. పాఠశాల కరెస్పాండంట్ సురే. వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతు మన హక్కులను కాపాడుతూ, బాధ్యతలను నెరవేర్చుకునే రోజన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొయిందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి కాసిరెడ్డి, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## మారెళ్ళ విద్యార్థిని అభినందించిన కలెక్టర్



ముండ్లమూరు మేజర్ న్యూస్: మండలంలోని మారెళ్ళ గ్రామానికి చెందిన విద్యార్థిని జిల్లాకలెక్టర్ రాజాబాబు అభినందించారు. పాఠశాల విద్యార్థులు శాసనసభ నమూన సమావేశంలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని మారెళ్లకు చెందిన విద్యార్థిని కే శ్రావణ సాయికి జిల్లా కలెక్టర్ రాజబాబు ప్రశంసా పత్రాన్ని అందించారు. దర్శి నియోజకవర్గ స్థాయిలో శ్రావణ సాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది శ్రావణ సాయం జిల్లా కలెక్టర్ అభినందిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్చుకొని ఉన్నత స్థాయి చే రలన్నారు. శ్రావణ సాయిని ఉపాధ్యాయులతోపాటు గ్రామస్తులు అభినందించారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



పొదిలి, మేజర్న్యూస్: రాజ్యాంగ దినోత్సవ వేడుకలు బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కేవేల్ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జైభీమ్ నినాదాలు చేసి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యంగ స్ఫూర్తిని కాపాడాలని, ప్రపంచంలోనే అద్భుతమైన రాజ్యాంగాన్ని అందించిన మహినీయులను ఎన్నిటికి మరిచి పోకుడదని వారిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొవాలని కోరారు. కార్యక్ర మంలో శానిటరి ఇన్స్పెక్టర్ మారుతి రావు,సిబ్బంది శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మార్కాపురం జిల్లా ఏర్పాటు అభినందనీయం




గిద్దలూరు, మేజర్న్యూస్: మార్కాపురం జిల్లాను సాకారం చేయడంలో కృషి చేసిన పశ్చిమ ప్రకాశం ప్రాంత శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి(గిద్ద లూరు) కందుల నారా యణరెడ్డి (మార్కాపురం), డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి(కనిగిరి)కి, అలాగే ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసుల రెడ్డికి పుల్లారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఉలవపాడులో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం



ఉలవపాడు మేజర్న్యూస్: ఉలవపాడు గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ ఆధ్వర్యంలో 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం బుధ వారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉలవపాడు లోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళు లర్పించారు.ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు నన్నం పోతురాజు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు సభ్యత్వం కట్టిన జయంత్బాబు

టంగుటూరు, మేజర్న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో బుధవారం మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు గ్రామానికి చెందిన 50 మంది విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయ సభ్యత్వానికి నగదు చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాఖ గ్రంథాలయాన్ని విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జ్ఞానాన్ని సంపాదించుకోవాలని తెలిపారు. మండల టిడిపి అధ్యక్షులు చదలవాడ చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్రంథాలయాల ద్వారానే ఎంతోమంది మేధావులు చదువుకొని ఉన్నత స్థితికి చేరుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ నిర్వాహకులు జీ.వర్ధన రాజు, క్రాంతి, భాష్యం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ప్రేమ శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీక క్రిస్మస్: ఎమ్మెల్యే

వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: క్రిస్మస్ ప్రేమ శాంతి సేవ మరియు మానవత విలువలకు ప్రతీక అని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు.క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రిస్మస్ నెల ప్రారంభ సందర్భంగా మండలంలోని బలిజేపల్లి గ్రామంలో రాజా రవీంద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ స్టార్ ను మంగళవారం రాత్రి ఆయన ప్రారంభించారు.క్రిస్మస్ కేక ను కట్ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు అయిన సభలో ఆనందబాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఒకరికి ఒకరు తోడుగా నిలబడి సమాజంలో సౌభాతృత్వాన్ని పెంపొందించి పేదవారికి చేయూతనివ్వడం ద్వారా క్రిస్మస్



యొక్క నిజమైన అర్థాన్ని మనం ఆచరించిన వారు అవుతామన్నారు.క్రిస్మస్ స్టార్ ఏర్పాటుచేసిన రాజా రవీంద్ర యూత్ సభ్యులను ఆయన అభినందించారు, అదేవిధంగా రాజా రవీంద్ర యూత్ సభ్యులు పేదలకు సెమీ క్రిస్మస్ పురస్కరించుకొని దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దుప్పలపూడి సుధాకర్,మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,రేపల్లె ఎమ్మార్వో మోర్ల శ్రీనివాసరావు,టిడిపి నాయకుల బెల్లంకొండ వెంకటేశ్వర్లు,బండారు సూరి బాబు,బుజ్జి బాబు,కోగంటి విశ్వం, సత్యనారాయణ,పరిసా సాంబశివరావు,రాజా రవీంద్ర యూత్ సభ్యులు,సంఘస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న సుబ్రహ్మణ్యస్వామి దేవాలయాల్లో సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తూర్పు గంగవరం గ్రామంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఉన్న శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారికి ఆలయ పూజారి బెల్లంకొండ శ్రీనివాస్ అభిషేకం అలంకరణ చేశారు.

## అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్ : భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా బాపట్ల పట్టణంలోని బుధవారం జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు, మందపాటి ఆంజనేయ చారువాక గిరిజారాణి పాలెం సరోజినీ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జడ్పి హైస్కూలు విద్యార్థి

పెద్దారవీడు, మేజర్‌న్యూస్: పెద్దారవీడు జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయురాలు యం.కనకదుర్గ తెలిపారు. తమ పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి మేకల రూపస్ మండల, డివిజన్, జిల్లా స్థాయి పోటీలలో రాణించి రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం గర్వకారణమని తెలుపుతూ, హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలలో రాణించి విజయునిగా నిలిచి మెడల్ సాధించి పాఠశాలకు ఘనతను తీసుకురావాలని విద్యార్థి రూపస్‌ను ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థిని, విద్యార్థులు ఆకాంక్షించారు.

## పూజితకు కూటమి నేతల శుభాకాంక్షలు




వేటపాలెం, మేజర్‌న్యూస్: వినుకొండలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 24, 25 తేదీల్లో నిర్వహించిన అండర్–17 బాల, బాలికల రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పందిళ్ళపల్లి జడ్‌పి హైస్కూల్ విద్యార్థిని అబ్బు పూజిత హేమర్ త్రో విభాగంలో కాంస్య పతకం సాధించింది.ఈ సందర్భంగా పందిళ్ళపల్లి ఎన్డీఏ కూటమి నేతలు పూజితకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జనసేన నాయకుడు ఆర్.కే. నాయుడు, పందిళ్ళపల్లి టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పేరిశెట్ల బాలచంద్ర, వేటపాలెం టిడిపి నాయకుడు గుత్తి ఆంజనేయులు, జనసేన చేనేత వికాస విభాగ ప్రధాన కార్యదర్శి దొగుపర్తి లలిత్ కుమార్, టీడీపీ నాయకులు పోలకం శేఖర్, పల్లపోలు శ్రీనివాసరావు, గుత్తి లింగమూర్తి, జనసేన యువనాయకులు చెరుకూరి చిన్ని, ఘంటా సూర్య తేజ పాల్గొని పూజితను అభినందించారు.

# చెనికల వివాహ వేడుకలో దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: విజయవాడలో జరిగిన చెనికల వివాహ మహోత్సవ కార్యక్రమంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దార పనేని చంద్రశేఖర్ పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు పంచాయతీ పరిధిలోని జంగాలపల్లె గ్రామానికి చెందిన చెనికల వెంకటేశ్వరరావు, చెంచులక్ష్మి దంపతుల కుమార్తె శ్రావణి, భూమి రెడ్డిపల్లి గ్రామానికి చెందిన బాలే బోయిన మాలకొండరాయుడు, తిరుపతమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ ల వివాహ వేడుకలు బుధవారం విజయవాడలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌కు అత్యంత సన్నిహితులైన చెనికల వెంకటేశ్వరరావు కుమార్తెను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకల్లో చెనికల చినమాల కొండయ్య, మక్కా



నాగరాజు, బొడ్డు వెంకటేశ్వర్లరావు, చెనికల నాగేశ్వరరావు, చెనికల శ్రీనివాసరావు, బొడ్డు సుధాకర్, బొడ్డు రవి, బొడ్డు పెద దానమయ్య, చిన్నదానమయ్య, మానం నాగేశ్వరరావు, మానం సాయి, మానం కిరణ్, చెనికల రామయ్య చెనికల బ్రదర్స్, మానం బ్రదర్స్, బొడ్డు బ్రదర్స్, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

## సీఎం సహాయనిధితో పేదల జీవితాల్లో వెలుగులు



దర్శి, మేజర్‌న్యూస్: ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపేట వేస్తున్నారని సీఎం సహాయనిధి పేదల జీవితాల్లో వెలుగు నింపుతుందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. డాక్టర్ లక్ష్మీ నివాసం వద్ద బుధవారం దర్శి పట్టణంలోని 7వార్డ్, గాంధీనగర్‌కు చెందిన బట్టువరపు అడుగుల శ్రీనివాసులుకి అనారోగ్య కారణం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2,50,000 రూపాయల ఎల్.ఓ.సి చెక్కుని డాక్టర్ లక్ష్మీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకం: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

జాతీయ ఐక్యత, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రా టత్వాన్ని విద్యార్థులు, ప్రజల్లోనూ పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నా మని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. విద్యార్థులు, సభికులతో భారత రాజ్యాంగ పీఠిక ను కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.అభివృద్ధి చెందుతున్న దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకమని కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారా లతోనే ప్రజలు సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని వివరించారు. ప్రజలు సంతోషం, స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే అతిపెద్ద రాజ్యాంగం కలిగిఉన్న భిన్నమైనది మన భారతదేశం అని వివరించారు. స్వేచ్ఛ, సమానత్వంతో ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు.



రాజధాని అమరావతిలో జరుగుతున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. రాజశేఖర్ అనే విద్యార్థి ప్రొటెం స్పీకర్ గా వ్యవహరించడానికి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. అనంతరం మాక్ పార్లమెంట్‌కు ఎంపికైన 10 మంది విద్యార్థులను పతకాలు, అవార్డులతో కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ



నాగులుప్పలపాడు, మేజర్ న్యూస్: మండలంలోని టి.అగ్రహారం గ్రామంలో నేడు ఏకశిల అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ సందర్భంగా గత రెండు రోజులు విశేష హోమాలు, ప్రతిష్ఠ క్రతువు నిర్వహించారు. గురువారం ప్రతిష్ఠ అనంతరం భక్తులకు అన్నదానం చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్థుల సహకారంతో స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# మార్కాపురం జిల్లాగా ప్రకటించడం హర్షణీయం

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం జిల్లాగా ప్రకటించిన సందర్భంగా మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నాయకులు కృష్ణారావు, ఇతర పార్టీల నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఇమ్మడి కాశీనాథ్ మీడియాతో మాట్లాడుతూ మార్కాపురం జిల్లా ప్రకటించడంతో మార్కాపురం పరిసర ప్రాంత ప్రజలంతా సంతోషంగా పండుగ చేసుకుంటున్నారని, మార్కాపురం జిల్లా సాధనకై ఉద్యమాన్ని ప్రారంభించిన రోజు నుండి అన్ని రంగాల వారు సహకరించారని, ఉద్యమం తీవ్రమైన సమయంలో ఆమరణ నిరాహార




దీక్షకు దిగటంతో గత పాలకులు మమ్ముల్ని పోలీస్ స్టేషన్ తరలించి దీక్షను భగ్నం చేయడం జరిగిందని, అదే విధంగా అప్పటి ప్రతిపక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు మార్కాపురం పర్యటనకు వచ్చిన సమయంలో వారు మా కూటమి ప్రభుత్వం వస్తే జిల్లా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు మార్కాపురం జిల్లాగా ప్రకటించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, అదే విధంగా మార్కాపురం జిల్లా చేయాలని 63 రోజులపాటు అన్ని పార్టీల నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ కలిసి ఉద్యమం నిర్వహించామని, అలాగే ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులను కలిసిన మండల నేతలు



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: ఎర్రగొం డపాలెం అసెంబ్లీ నియోజకవర్గ జన సేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గౌతమ్ రాజును రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ సభ్యునిగా కూటమి ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా త్రిపురాంతకం మండల ప్రెస్ క్లబ్ సభ్యులు దూళ్ల బాలు,మణి విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గౌతమ్ రాజు మాట్లాడుతూ అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే అందుబాటులో ఉండి ప్రభుత్వ పరంగా ఎస్సీ కమిషన్ సభ్యునిగా న్యాయం చేకూరుస్తానని హామీ ఇచ్చారు. తనకు ఎస్సీ కమిషన్ సభ్యునిగా ప్రభుత్వం నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# యువతకు ఉపాధి కల్పనే లక్ష్యంగా పని చేయాలి

**పరిశ్రమల స్థాపనలకు వచ్చిన అర్జీలను పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులకు ఆదేశం**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ప్రతి ఇంటికి ఒక పారిశ్రామిక వేత్తని తయారు చేయడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో జిల్లా స్థాయి ఇండస్ట్రీస్, ఎక్స్ పోర్ట్స్ ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి పెద్ద ఎత్తున ప్రోత్సహించాలని తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం పారిశ్రామి పారిశ్రామికవేత్తల నుండి వచ్చిన దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలని ఆయన అన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేయాలని ఆయన అన్నారు. జిల్లాలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం క్రింద 1489మంది లబ్ధిదారులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో పరిశ్రమలు స్థాపించడానికి వైజాగ్‌లో జరిగిన పారిశ్రామిక వేత్తల సదస్సులో 5 కంపెనీలు 1200 కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ఒప్పందాలు చేసుకున్నాయని వాటిని స్థాపించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ బి. శ్రీనివాసరావు, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీహరి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ, ట్రాన్స్ కో ఎస్.ఇ కట్టా వెంకటేశ్వర్లు, జిల్లా రవాణాశాఖ అధికారి సుశీల, లీడ్ బ్యాంకు మేనేజర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో కృష్ణకిశోర్

రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జెల్లివారి పుల్లల చెరువు గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే గిద్దలూరులో ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి నంది శ్రీనివాసులు, భవనం శ్రీధర్ రెడ్డి శాలువా పూలమాలతో సాగర స్వాగతం పలికి వారితో కలిసి జెపి చెరువు గ్రామంలో పట్టి ఓబులయ్య శ్రీఅభయాంజనేయ విగ్రహప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, గిద్దలూరు తెలుగుదేశంపార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణకిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. తదుపరి ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి గ్రామస్తుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, క్రిష్ణ కిశోర్ రెడ్డికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాచర్ల మండల అధ్యక్షులు కటిక యోగనంద్, యంపిటిసి జెట్టి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి గాలయ్య, నెమిలి గుండం రంగస్వామి దేవస్థానం చైర్మన్ సిద్ధం నరసింహులు, గ్రామపార్టీఅధ్యక్షుడు తిరుపాలయ్య, బోళ్లవరం ఆదినారాయణ, గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, కన్నెసాని గోపాల్, పేర్ల సుధీర్ కుమార్ రెడ్డి, యంఇఓ నల్లబోతుల అశ్విన్ కుమార్, మండల జెనసేన అధ్యక్షుడు పుట్టా బాలకృష్ణ, తురిమెళ్ళ రవి, సొంట్టం కళ్యాణ్ రెడ్డి, యంవి సాయి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతే దేవుడు - రైతుకు అండగా కూటమి ప్రభుత్వం



**గంజివారిపల్లిలో రైతన్న - మీకోసం ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు**

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గం గంజివారిపల్లిలో బుధవారం జరిగిన రైతన్న-మీకోసం వారోత్సవాల కార్యక్రమంలో టిడిపి ఇంచార్జీ గూడూరి ఎరీక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని రైతుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వివరాలు తెలియజేసి కరపత్రాలను పంపిణీ చేశారు. రైతులతో మాట్లాడిన ఎరీక్షన్ బాబు, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతు సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని తెలిపారు. 'అన్నదాత సుఖీభవ పథకం ద్వారా పెట్టుబడి సాయం అందించడంతో పాటు, పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం శ్రద్ధగా పనిచేస్తోంది' అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రైతుల భరోసా కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు పంచసూత్రాలు నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సాహం వంటి అంశాలను అధికారులు రైతులకు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, సచివాలయం సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొని గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. రైతన్న-మీకోసం కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి వ్యవసాయ సంబంధిత సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగలరెడ్డి, తోట మహేష్ నాయుడు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా పోలీసు కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోలీస్ అధికారులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాజ్యాంగపరిరక్షణలో పోలీస్‌శాఖ పాత్ర ముఖ్యమైనదని, అందులో భాగంగా పోలీసులుసమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, పౌరుల ప్రాథమిక హక్కులు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణలో బాధ్యతాయుతమైన సేవలు అందించాలని కోరారు. అనంతరం రాజ్యాంగపీఠికను చదివి వినిపించి పోలీసులు, సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు. డిపిఓ ఏవో రామ్మోహన్‌రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ యం.శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, అర్‌ఐలు రమణారెడ్డి, సీతారామరెడ్డి, డిపిఓ సూపరింటెండెంట్లు సంధాని భాషా, శైలజ, ఎస్సైలు జాన్ పీటర్, సురేష్ బాబు, శ్రీనివాసరావు, తిరుపతిస్వామి, మస్తాన్‌వల్లి సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలకు ఏఎంసి చైర్మన్ సాయం

పామూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని పాఠశా లల్లో ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులకు యోగ, సాంస్కృతిక శిక్షణ తరగతులు ప్రారంభించే ప్రభుత్వ ఆదేశాల మేరకు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్ రూ.50వేలు ఆర్థిక మద్దతు ప్రకటించారు. బిజెపి నేత కొండిశెట్టి రమణయ్య రూ.10వేలు, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి రూ.10వేలు, యూనిట్ కో కన్వీనర్ మాలపాటి వెంకటేశ్వరరెడ్డి రూ.10వేలు రూపాయలతో విద్యార్థుల భవిష్యత్తును ఉద్దేశించి ఆర్థిక సహకారం అందించారు. ఈ సహకారం ద్వారా విద్యార్థులకు మంచి విద్యా అవకాశాలు



కల్పిస్తూ వారి భవిష్యత్ రోజులను మెరుగుపరుస్తుందని అధికారులు తెలిపారు. ఈ చర్యతో విద్యార్థుల్లో ఆరోగ్య పూర్వక జీవనశైలి, సంస్కృతివంతమైన అభివృద్ధి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.బ్రహ్మయ్య, ఎంఈఓ కోటిరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ కొండలు, పంచాయతీ కార్యదర్శి అరవింద తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి గొట్టిపాటి లక్ష్మీ ఘన నివాళి



దర్శి, మేజర్‌న్యూస్: రాజ్యాంగ మౌలిక సూత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్బంగా దర్శి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గొట్టిపాటి లక్ష్మి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు నెమిలయ్య, రాష్ట్ర నాటక రంగా కలపరిషత్ డైరెక్టర్ ఓబుల్ రెడ్డి, దర్శి మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## దేశానికి దిక్సూచి భారత రాజ్యాంగం: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: భారతదేశానికి దశా దిశా చూపింది భారత రాజ్యాంగం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. బుధవారం కనిగిరిలోని సుగుణమ్మ హాస్పిటల్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని ర్యాలీ అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర నాయకులు చదలవాడ బాల గురవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రకాశం జిల్లా బిటిఏ అధ్యక్షులు దద్దాల శ్రీనివాసులు యాదవ్, బీసీ ఐక్యవేదిక నాయకులు పల్లా మాలకొండయ్య, మాజీ బిటిఏ నాయకులు డి.శివకాశయ్య, కనిగిరి నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షులు కొండయ్య, సిహెచ్ వెంగయ్య బిటిఏ నాయకులు, కల్లకుంట్ల గురు ప్రసాద్, రజక సంఘం నాయకులు కోమటికుంట్ల బాబురావు, మాజీ ఆర్మీ చింతలపూడి వెంకటేశ్వర్లు, బిసి నాయకులు చింతలపూడి తిరుపాలు, నాయిబ్రాహ్మణ నాయకులు, కనిగిరి మనోహర్ బీసీ నాయకులు, వెంకీ, బీసీ నాయకులు




కొంపల పెద కాశయ్య, బీసీ నాయకులు వేల్పుల రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ షేక్, మస్తాన్ రిటైర్డ్ లైబ్రరీ డాక్టర్ పచ్చవ రాజశేఖర్, ఆర్ఎంపి షేక్ పీరా, ఎఐయుటియూసి నాయకులు గొర్రెముచ్చు రామారావు, సిపిఐ మండల అధ్యక్షులు సయ్యద్ యాసిన్, సిపిఐ నాయకులు సయ్యద నాయబ్ రసూల్, గుజ్జుల బాలిరెడ్డి, సిపిఐ నాయకులు గోచిపాతల చిన్నబాబు, ఏపీ దళిత వేదిక ప్రకాశం జిల్లా అధ్యక్షులు గోచిపాతల చిన్నబాబు, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దమ్ము కేశవ, దమ్ము వెంకటేష్, గుటిపాటిపల్లి ఎంపిటిసి పాపపత్తిని నాగేశ్వరరావు, వీఆర్‌వో కలుకూరి వెలుగొండయ్య రిటైర్డ్ ఉపాధ్యాయులు పందిటి చిన్న కొండయ్య, హనుమంతునిపాడు మాజీ సర్పంచ్ దళిత నాయకుడు మురారి నరసయ్య, డాక్టర్ దార్ల సందీప్ కుమార్, అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య, రిటైర్డ్ పీఈటి ఉపాధ్యాయుడు పాపాబత్తిని నారయ్య, అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ ఎరజాల బాల నారాయణ, ప్రకాశం జిల్లా మాలల జేఏసీ ఉపాధ్యక్షులు కలవకూరి శాంతరాజు, జిల్లా జేఏసీ నాయకులు స్వర్ణ యానాది, ప్రకాశం జిల్లా దళిత హక్కుల పోరాట సమితి ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్, రిటైర్డ్ ఎన్‌టిపిసి ఉద్యోగి జొన్నలగడ్డ చిన్న వెంకటయ్య, రిటైర్డ్ పోస్ట్ మాష్టర్ కుడారి కొండయ్య, కనిగిరి నియోజకవర్గం మాలల జేఏసీ అధ్యక్షులు కొటికల బాల బాదుర్ల, ప్రధాన కార్యదర్శి కోటపాటి రమణ, జేఏసీ నాయకులు దమ్ము శ్రీనివాసులు, జొన్నలగడ్డ ధర్మేందర్, గడ్డం తిరపతయ్య, చత్తీస్గడ్ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగి ఆత్మకూరు బాలయ్య పాల్గొన్నారు.

## ఇంటూరి రోశయ్య మృతి తీరని లోటు

### నివాళులర్పించిన చైర్మన్ పిల్లి మాణిక్యరావు



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పురిటిగడ్డ ఈదుమూడి గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు ఇంటూరి రోశయ్య(51) అకాల మరణానికి చింతిస్తున్నామని అతనిమరణం ఉద్యమానికి తీరని లోటని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి.మాణిక్య రావు అన్నారు. బుధవారం ఈదుమూడి గ్రామంలో రోశయ్య మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీఎస్ ప్రతినిధులు గద్దె త్యాగరాజు, కొలకలూరి విజయ్ కుమార్, తేళ్ల జయరాజ్, బండారు సురేష్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవ ర్యాలీలో శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : 76వ రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా స్థానిక భాగ్య భాగ్యనగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు భారత రాజ్యాంగాన్ని పూర్తి చేసుకున్న రోజుగా నవంబర్ 26ని పురస్కరించుకొని విద్యార్థులు స్కూల్ నుండి కలెక్టరేట్ వరకు మానవహారం నిర్వహించారు ఈ ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్కూల్ ఆర్‌ఐ అనిల్ కుమార్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసినటువంటి కృషిని కొనియాడుతూ రాజ్యాంగ విలువలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిత్వ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పావని, డీన్ శివ, కోఆర్డినేటర్ జిఎస్ఆర్, ప్రైమరీ ఇంచార్జ్ కే.కళ్యాణి, ఏవో రామకృష్ణ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు అందరూ పాల్గొన్నారు.

## మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపిక

### పరిశీలకునిగా శ్రీపతి ప్రకాశం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఏఐసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సంస్థ గత నిర్మాణంలో భాగంగా సంఘటన్ సృజన అభియాన్ కార్యక్రమానికి ప్రకాశం జిల్లాకి చెందినసీనియర్ కాంగ్రెస్ నాయకులు పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని ఎంపిక ప్రక్రియకు పీసీసీ పరిశీలనకునుగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలారెడ్డి ఎంపిక చేశారు. ఏఐసీసీ పరిశీలనగా మాజీ ఎమ్మెల్యే సంజయ్ దత్‌తో పాటు మచిలీపట్నం జిల్లా అధ్యక్షుడు ఎంపికలో పాల్గొంటారు.

## రాజ్యాంగమే ఈ దేశానికి వజ్రాయుధం: ప్రొ.మూర్తి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాజ్యాంగమే ఈ దేశానికి వజ్రాయుధం అని ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి అన్నారు. బుధవారం విద్యాలయంలో ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి మూర్తితో పాటు విశిష్ట అతిథి దేవకుమార్, సిఈఓ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, విద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలామణిలు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగం గొప్పతనాన్ని వివరించారు. విశ్వవిద్యాలయ కంట్రోల్ అఫ్ ఎగ్జామినేషన్ డా. ఏ భారతీదేవి రాజ్యాంగ ప్రవేశిక పీఠికను విశ్వవిద్యాలయ విద్యార్థిని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించినారు. విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.









# స్వామి సన్నిధిలో పడి పూజ

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో నడి ఒడ్డున వెలసి ఉన్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి ఆధ్యాత్మిక వెలుగులో మునిగింది. తెలుగుదేశం పార్టీ కనిగిరి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులతో హాజరై స్వామి పూజల్లో పాల్గొన్నారు. మాలలతో అలంకరించిన స్వామి సన్నిధిలో భక్తుల కీర్తన మధ్య పడి పూజ నిర్వహించారు. మాలలు ధరించిన స్వాములకు రాత్రి బిక్ష ఏర్పాటు చేసి స్వాములు ఆధ్యాత్మిక తపస్సు కొనసాగించారు. పడి పూజ సందర్భంగా భక్తులు స్వామి సన్నిధిలో ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. పోతిరెడ్డి తిరుపతిరెడ్డి సతీమణి నాగేంద్రమ్మ, కుమార్తె వినోదిని, కుమారుడు హర్షవర్ధన్ స్వామి సన్నిధిలో పాల్గొన్నారు. దేవస్థాన అర్చకులు చిమట పట్టాభి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. దేవాలయ ప్రాంగణం రాత్రి దీపాల వెలుగు, భక్తుల కీర్తనలో మారుమోగింది. భక్తుల ఉత్సాహం, స్వామి దర్శనం, పడిపూజ వైభవం రాత్రంతా కొనసాగింది. పడి పూజలో పాల్గొన్న ప్రతి భక్తి ఆధ్యాత్మిక శాంతి, ఆనందాన్ని పొందారని తెలిపారు. స్థానిక ప్రజల్లో భక్తి ఉత్సాహం, సాంస్కృతిక వైభవం రాత్రంతా స్ఫూర్తిగా నిలిచింది. స్వామి సన్నిధిలో జరిగిన ప్రతి కార్యక్రమం భక్తులకు మరచిపోలేని ఆధ్యాత్మిక అనుభూతిని అందించింది. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, స్వాములు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కీచక ఉపాధ్యాయుడికి గ్రామస్థులు దేహశుద్ధి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బి.నిడమానూరు గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో నిర్వహిస్తున్న బాలికల ప్రభుత్వ కళాశాలలో బక్కమంతుల వినయ్ అనే తెలుగు ఉపాధ్యాయుడు విద్యార్థులకు క్లాసులు చెప్తూ అందరినీ లైంగికంగా వేధిస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అయితే అదే కళాశాలలో ఓ విద్యార్థిని పట్ల ఆ ఉపాధ్యాయుడు అనుచిత ప్రవర్తన చేశాడనే సమాచారం బుధవారం వెలుగులోకి వచ్చింది.ఆ బాలిక ఆ సమాచారాన్ని తల్లిదండ్రులుకు చేరవేయడంతోవారి బంధువులు పాఠశాలకు చేరుకొని ఆ ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు గ్రామంలో పెద్దలు ఆ ఉపాధ్యాయుడిని పాఠశాల నుండి తీసుకు వెళ్లినట్లు సమాచారం. గతంలో ఆ ఉపాధ్యాయుడు పనిచేసిన పాఠశాలల్లో కూడా ఇలాగే విద్యార్థునీల పట్ల అనుచిత ప్రవర్తన చేసినట్లు తెలియ వస్తుంది. ఒక పక్క విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పదేపదే ఉపాధ్యాయులు నైతిక విలువలు పాటించాలని చెప్తున్నప్పటికీ ఉపాధ్యాయుల తీరులో మార్పు రావటం లేదు. ప్రకాశం జిల్లాలో సింగరాయకొండ, పాకల, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిల పట్ల లైంగిక వేధింపులుకు ఉపాధ్యాయులు పాల్పడారని పోలీస్ కేసులు కూడా నమోదైన సంగతి విధితమే! ఒక సారి సస్పెండ్ అయినా తన వక్ర బుద్ధిమాత్రం మారలేదు. గతంలో ఆయన బీసీ సంఘం నాయకుడు అవతారం ఎత్తాడు. ఇప్పుడేమో కీచక టీచర్ అయ్యాడు. ఈ సంఘటనపై విద్యాశాఖ, పోలీస్ శాఖలు ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## చిలుకూరుపాడులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు బత్తుల నాగేంద్రవదన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు 35 అంశాలకు సంబంధించి సోషల్ స్టడీస్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగిందన్నారు. మాక్ అసెంబ్లీ జనాలతో అద్భుతంగా నిర్వహించారు. గ్రామస్తులు కంచర ప్రసాద్ విద్యార్థులకు నగదును పారితోషికం ప్రకటించడం జరిగిందన్నారు. విద్యార్థులు నాటికలు పాటలు ఏకపాత్రాభినయాలు చేసే అద్భుతంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఉపాధ్యాయులందరి సహకారంతో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అన్ని కార్యక్రమాలను చేపట్టారని ఎంఈఓ తెలిపారు.

## బహిరంగంగా మద్యం తాగిన వారికి జరిమానా

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో పలు గ్రామాల్లో స్థానిక ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు సిబ్బందితో బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతున్న 9 మందిని దాడి చేసి పట్టుకోని దర్శి కోర్టుకు హాజరపరచగా దర్శి కోర్టు వారికి ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా వేయడం జరిగిందని ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు తెలిపారు.

## కుమారుడి జ్ఞాపకంలో

## పువ్వాడి రాంబాబు దంపతులు అన్నదానం



పామూరు, మేజర్‌న్యూస్: కుమారుడిని కోల్పోయిన దుఃఖాన్ని సేవా మార్గంలో మార్చుకుని పామూరు మండల మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, వెంకట సుజాత ఆదర్శంగా నిలిచారు. స్వర్గీయ కుమారుడు వెంకట సాయి కార్తీక్ జ్ఞాపకార్థంగా బుధవారం పామూరు పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో మాలధారణ స్వాములకు భవ్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని తమ సౌజన్యంతో నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి రాంబాబు దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. దేవస్థానం చైర్మన్లు గుత్తి వెంకటరాజా, కావిటి సుబ్బయ్యలు రాంబాబు దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటాన్ని బహుకరిస్తూ వారి సేవా భావాన్ని అభినందించారు. కార్యక్రమంలో కంభాల రోశయ్య స్వామి, ఓగూరి నరసింహారావు, పోశం శ్రీనివాసులు, అయ్యప్ప స్వాములు, భవానీ స్వాములు, గోవింద స్వాములు, శివ స్వాములు, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## వైస్ ఎంపీపీ కుమారుని వివాహంలో

## డాక్టర్ లక్ష్మీ దంపతులు



ముండ్లమూరు మేజర్ న్యూస్ మండల వైసీ వైస్ ఎంపీపీ వేముల జానకి రామయ్య పద్మ దంపతుల కుమారుని వివాహంలో దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి టిడిపి నాయకులూ డాక్టర్ కడియాల లలిత్ సాగర్ పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ కుమారుడు వంశీ, దీపిక వివాహ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ దంపతుల పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచులు టిడిపి నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కూటమి నేతల సంబరాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి నియోజక వర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో విలీనంతో పాటు అద్దంకిని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించటం పట్ల అద్దంకిలో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆమెకు బుధవారం రాత్రి అద్దంకి పట్టణంలోని పోతురాజు గండి వద్ద గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కేకు కోసి పంచారు. గుగుల్ మూడు రాజశేఖర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పలువురు నేతలు మాట్లాడారు. ఎన్ని కల సమయంలో ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి రెండు హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో పట్టణ పార్టీ అధ్యక్షుడు అరిగెల నాగరాజు, మండల పార్టీ అధ్యక్షుడు మానం మురళీమోహన్ దాస్, నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, కాకాని అశోక్, కుందారపు రామారావు, ఎం జె స్టాలిన్, మన్నం త్రిమూర్తులు, ప్రసన్నాంజనేయ స్వామి చైర్మన్ చుండూరి మురళి సుధాకర్, బచ్చుల వాసు, పెంట్యాల రామాంజనేయులు, కటారి నాగేశ్వరరావు, బండారుపల్లి శ్రీనివాసరావు, పూనూరు నరేంద్ర, ఏడుకొండలు, గోవాడ శ్రీకాంత్, మాగులూరి గోపాలకృష్ణ, బిల్లపాటి రామాంజనేయులు, జానకిరామయ్య, మాబు, కాలేషావలి, గోరంట్ల సాయి, సుబ్రహ్మణ్యం, కరిముల్లా తదితర కూటమి నేతలు ఉన్నారు.



## ప్రసన్నాంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి మండలం సింగరకొండ ప్రసన్నాంజ నేయం స్వామిని కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మి బుధవారం దర్శించుకున్నారు.ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.అనంతరం ఆమెకు పూజారులు ఆశీర్వచనం అందించి స్వామివారి చిత్రపటాన్ని అందించారు. కార్యక్ర మంలో పాలకమండలిసభ్యులు నూతి ప్రసాదు, పద్మజ ,వెంకట రత్నం ,నాగమ్మ , బత్తుల చంద్ర శేఖర్, ఆకుల కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్‌గా తాడికొండ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ గా చావలి గ్రామానికి చెందిన తాడికొండ వెంకటేశ్వరరా వును నియ మించినట్లు ఉత్తర్వులు అందా యి. తాడికొండ వెంకటే శ్వరరావు గతం లో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ లో పని చేసారు.తెనాలి మార్కెట్ యార్డ్ డైరెక్టరు గా పని చేశారు. నూతనంగా ఇప్పుడు ఏఐసిసి ప్రతిష్టాత్మం గా తీసుకున్న సంస్థ గత నిర్మాణ కార్యక్రమానికి కాంగ్రెస్ అధిష్టానం గుంటూరు జిల్లా పార్టీ అబ్జర్వర్ గా నియమించింది.ఈ సందర్భంగా తాడికొండ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో పదవిని ఇవ్వారన్నారు.తన వంతు శాయశక్తుల పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వెంకటేశ్వరరావు తెలిపారు.

# కార్యకర్తకు అండగా భీమా పథకం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు శివప్రసాద్ అన్నారు బుధవారం స్థానిక కార్యాలయంలో నియోజకవర్గం చెరుకుపల్లి మండలం ఆరుంబాక గ్రామంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు వేము ఆదినారాయణ ప్రమాదం వల్ల చనిపోయారు మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆ వ్యక్తి కి పార్టీ భీమా రూ-5,00,000/- వచ్చేందుకు కృషి చేసారు. ఆ చెక్కును వారి భార్య కవిత కు అందజేశారు ఈ సందర్భంగా బాధితుని భార్య కవిత మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వారికి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ ఆయన సోదరులు అనగాని శివప్రసాద్ ఎంతో అండగా నిలబడుతున్నారని ప్రస్తుతం ఉన్న ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మా కుటుంబానికి వారు అందించిన ఆర్థిక సహాయం ఎంతగానో ఉపయోగపడుతుందని జీవితాంతం అనగాని సోదరులకు రుణపడి ఉంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయ పాలక మండల సభ్యులు జీవీ నాగేశ్వరరావు మంత్రి వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతన్న మీకోసం ప్రోగ్రాంలో ఎమ్మెల్యే కొండయ్య

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రైతన్న మీకోసం ప్రోగ్రాంలో భాగంగా చీరాల మండలం బుర్రవారిపాలెంలో బుధవారం అన్నదాతలను కలిసి ఇంటింటికి తిరిగి డిమాండ్ ఆధారిత పంటలైన రాగులు, జొన్నలు, సజ్జలు,కొర్రలు వంటి ఇతర పంటలను వేసి ఆదాయం గడించవలసిందిగా రైతులకు ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు టి. రత్నకుమారి ఏఓ నిర్మల, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కే.జనార్ధన్ రావు, పట్టణ టీడీపీ పార్టీ అధ్యక్షుడు దోగుబర్తి సురేష్ మండల పార్టీ అధ్యక్షుడు గంజి పురుషోత్తం, బుర్ల రాంబాబు బొంతగొర్ల వెంకటేశ్వర్లు,బుర్ల వెంకటేశ్వర్లు, రైతులు కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండలంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ఆమోదించి నదినాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ దినోత్సవం వేడుకలు బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడు తూ భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన అనంతరం దేశాభివృద్ధి, మౌళికవసతులు, ప్రజల జీవన హక్కులు తదితర అంశాలపై అంబేద్కర్ భారత రాజ్యాం గాన్ని నిర్మించగా కార్యక్రమంలో ఎంఇఓ ఆర్.కొం డారెడ్డి, మండల పరిషత్ అధికారులు, పంచాయతీ అధికా రులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# పెద్దరికం మన ఊరు సినిమా ప్రారంభం




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ముద్దుబిడ్డ జయ భారత్ రెడ్డి ఆధ్వర్యంలో బాపట్లలో "పెద్దరికం" మన ఊరు అనే సినిమా ప్రారంభమైంది. ఈ విషయమై బాపట్ల పట్టణంలోని క్షీర భావన్నారాణన స్వామి దేవస్థానంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. జయ భారత్ రెడ్డి మాట్లాడుతూ బాపట్లలో పుట్టి పెరిగిన నాకు ఈ పట్టణం పట్ల ఉన్న అనుబంధం వల్ల, మన ఊరి మట్టివాసనతో కూడిన కథతో సినిమా తీయాలని భావించాను. బాపట్ల భావదేవుని ఆశీస్సులతో ఈ చిత్రాన్ని ప్రారంభించాం. ప్రజల ప్రోత్సాహం కూడా లభిస్తే ఈ సినిమా విజయవంతమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆకుల సురేష్ రెడ్డి,హీరో సాయి సిద్ధార్థ, హీరోయిన్ వి. శ్రీ నాయుడు, నిర్మాత జయభారత్ రెడ్డి సహనిర్మాత ఎల్లావుల సురేష్ రాఘవ్, సీనియర్ నటుడుఅక్కల రామిరెడ్డి, కెమెరామెన్ బాబు కొల్లా బత్తుల,కళ్లెం హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## షేక్ రియాజ్‌ను కలిసిన విన్నకోట సురేష్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్, ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు షేక్ రియాజ్ మర్యాద పూర్వకంగా కలిసిన బాపట్ల నియోజకవర్గ జనసేన నాయకులు విన్నకోట సురేష్ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి, బాపట్ల తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి బాపట్ల A.M.C డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, బాపట్ల రూరల్ మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దాసరి ఏసుబాబు బాపట్ల పట్టణ నాయకులు కారుమూరి అంజినేష్ పసుపులేటి మహేష్ పాల్గొన్నారు.



## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం గర్ల్స్ హైస్కూల్ లో నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని ఏపీఎస్-ఎస్‌టీఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమ్మిటి వేణుగోపాలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రప టాలకు నివాళులర్పించారు. రాజ్యాంగ చరిత్ర, ప్రాముఖ్యతపై ఉపన్యాసాలు నిర్వహించారు. జాతీయ నాయకుల చిత్ర ప్రదర్శన, డ్రాయింగ్ మరియు క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సరోజిని సమన్వయం చేశారు.

# ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం



చిన్నగంజాం, మేజర్‌న్యూస్ :దేశంలో అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు దక్కుతున్నా యంటే అది రాజ్యాంగం కల్పించిన గొప్పతనమేనని మండల తహసీల్దార్ జె. ప్రభాకరరావు అన్నారు. 76వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని బుధవారం మండల తహసీల్దార్ జె. ప్రభాకరరావు, ఎంపీడీ వో కె. ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు అర్పించి నివాళు లర్పించారు. కార్యక్రమంలో డిటి సుజాత, ఏవో పూర్ణచంద్రరావు, మండల సర్వేయర్ సజ్జా లోకేష్, ఆర్ఐ ధనియాలు, విఆర్వోలు అమంచి సత్యం, నాగేశ్వరరావు, శ్రీదేవి, చెంచుపున్నమ్మ, రాధిక, నాగరాజు రెడ్డి, పద్మ, ఎన్‌కల వేణు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

బాపట్ల, మేజర్‌న్యూస్: ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో ధాన్యం కొనుగోలు మిల్లుల ఏర్పాట్లు పరిశీలించేందుకు బాపట్ల ఆర్డీవో గ్లోరియా ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ బృందం శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్లలోని వెంకట నాగసాయి ట్రేడర్స్ మిల్లును అధికారులు సందర్శించి స్టాక్ ఏర్పాట్లు, యార్డ్ సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సలీమా, సివిల్ సప్లైస్ డీటీ ఫణి కుమార్, ఫైర్, ఎనర్జీ, లీగల్ మెట్రాలజీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీలో విద్యాశాఖ అధికారి కిరణ్‌కుమార్



కొండెపి, మేజర్‌న్యూస్: జాతీయ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.కిరణ్ కుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముప్పవరంను బుధవారం సందర్శిం చారు. ప్రార్థన సమయంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలను అలంకరిం చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి.కోటిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, ఉమాచారి, రవీంద్ర, రాజ్యలక్ష్మి, హరిప్రసాద్, గురుదేవా తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com








# అట్టహాసంగా సుబ్బరామన్న జయంతి వేడుకలు

**జిల్లా వ్యాప్తంగా అభిమానుల సంబరాలు, విస్తృతంగా సేవా కార్యక్రమాలు**

**ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కేక్ కట్ చేసిన కుటుంబ సభ్యులు**





ఒంగోలు, మేజర్‌న్యూస్ : స్వర్గీయ మాగుంట సుబ్బ రామరెడ్డి 78వ జయంతి వేడుకలు మాగుంట అభిమానులు ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం రాంనగర్ 2వ లైనులోని మాగుంట కార్యాలయంలో స్వర్గీయ సుబ్బరామరెడ్డి చిత్ర పటానికి పుష్పమాలం కరణ, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వచించారు. అనంతరం నగరంలోని అభిలాష్ హెూటల్ సెంటర్ వద్ద, రైల్వే స్టేషన్ రోడ్డులో స్టేట్ బాంక్ వద్ద, అద్దంకి బస్సు స్టాండు సెంటర్‌లో ఉన్న స్వర్గీయ మాగుంట సుబ్బ రామరెడ్డి విగ్రహాలకు పుష్పమాలంకరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుబ్బరామన్న మనవడు మాగుంట సుబ్బరాంబాబు, బెజవాడ సురేష్ రెడ్డి, పిడిసిసి బ్యాంకు చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గంగాడ సుజాత, బెల్లం సత్యనారాయణ, తాతా ప్రసాదు, కండె శ్రీనివాసరావు, వసువులేటి శ్రీనివాసరావు, చింతపల్లి గోపి, పాలపర్తి శ్రీనారెడ్డి, ఇడమకంటి మల్లి కార్జునరెడ్డి, గొలగమూడి వెంకటేశ్వర్లు, అయినాబత్తిన కిట్టు, సయ్యద్ ఇస్మాయిల్, గొర్రెపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరులో...**

నెల్లూరులోని రెడ్ క్రాస్ స్పాస్టిక్ సెంటర్‌లో మాగుంట సుబ్బరామరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.

**అల్లూరులో...**

కొత్తపట్నం మండలం అల్లూరులో మాగుంట సుబ్బరామరెడ్డి విగ్రహానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ద్వారపాకుల శ్రీనివాసరెడ్డి, మండల జనసేన అధ్యక్షులు నున్న జానకి రామ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గేనేం సుబ్బారావు పూలమాలనేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుత్తికొండ శ్రీనివాసరెడ్డి జెట్టి సాయి దాసరి పోలయ్య శ్యాంబాబు పులకం సుబ్బారావు, దగ్గుబాటి రామారావు జయరావు, బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి నాగయ్యతో పాటు పలువురు తెలుగుదేశం జనసేన నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్.. నల్లచట్టాలను రద్దు చేయాల్సిందే

**సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల పిలుపు**

**ఒంగోలులో భారీ బైక్ ర్యాలీ, కలెక్టరేట్ ధర్నా**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఉద్యోగ, కార్మిక, కర్షకుల శ్రమను కార్పొరేట్ కంపెనీలకు దోపిడీ చేస్తున్న ఫాసిస్ట్ పాలకుల విధానాలకు మరో ఐక్య పోరాటం చేపట్టాలని పలువురు వక్తలు పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ నల్లచట్టాలు – నాలుగు లేబర్ కోడ్లుకు వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా – ట్రేడ్ యూనియన్ల దేశ వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం నాడు ఒంగోలులో బైక్ ర్యాలీ – నిరసన ప్రదర్శన చేపట్టారు. సంయుక్త కిసాన్ మోర్చా, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం ఏపి రైతు సంఘం సిఐటియు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం, సిఐటియు,ఏఐటియుసి, ఐఎఫ్ టియు, వ్యవసాయ కార్మికసంఘం జెఏసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్స్ రీప్రజెంటేటివ్స్ యూనియన్ మద్దత్తు ప్రకటించింది. బైక్ ర్యాలీ ఫ్లైఓవర్ వంతెన, ఆర్‌టిసి బస్టాండ్, తులసి రామ్, అద్దంకి బస్టాండ్, పాతమార్కెట్, మస్తాన్ దర్గా, కొత్తపట్నం బస్టాండ్, ఎబిఎం కాలేజీ చర్చి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వద్దకు చేరుకుంది. అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు, ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వి.హనుమారెడ్డి అధ్యక్షవర్గంగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ అయిదేళ్ల క్రితం కేంద్రం సంయుక్త కిసాన్ మోర్చాకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వెనక్కి తగ్గిందని ఆరోపణలు చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పమిడి వెంకటరావు, కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులను కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా మలచే నాలుగు లేబర్ కోడ్లు అత్యంత ప్రమాదకరమన్నారు. రైతు కూలీ సంఘ రాష్ట్ర నాయ కులు చిట్టిపాటి వెంకటేశ్వర్లు, ఎపి రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.లలిత కుమారి, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, వి.హనుమారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జూరు జయంతిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనే యులు, ఎఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె మాబు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివికొండారెడ్డి, జిల్లా కార్యదర్శి జి. శ్రీనివాసులు, శ్రామిక మహిళ జిల్లా కన్వీనర్ పి.కల్పన, సిఐటియు నాయకులు చీకటి శ్రీనివాస రావు, జి.రమేష్, టి.మహేష్, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి.బాలకోటయ్య, మెడికల్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్రకార్యవర్గ సభ్యులు సిహెచ్ చిరంజీవి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## సోలార్ విద్యుత్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సోలార్ విద్యుత్ వినియోగం వలన కలిగే ఆర్థిక ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం జిల్లాలో అమలవుతున్న తీరుపై బుధవారం ఆయన ప్రకాశం భవనంలోని తన ఛాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఈ పథకం అమలవుతున్న తీరు, పురోగతిని ఏపీసిపిడిసిఎల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు కలెక్టర్‌కు వివరించారు. నెలవారీ విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటున్న గృహాల యజమానులు సోలార్ విధానంలోకి మారేందుకు ఆసక్తి చూపుతున్నట్లు చెప్పారు. ఇంటి పైన సోలార్ సిస్టం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీ, మిగులు విద్యుత్తును ప్రభుత్వానికి విక్రయించడం ద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలను వారికి వివరించాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీఆర్డీఏ పీడీ నారాయణ, ఏపీసీపీడీసీఎల్ ఈ.ఈ.లు, నెడ్ క్యాప్ పిడి వంశీ, లీడ్ బ్యాంకు అధికారులు, సోలార్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సే చంద్రబాబు ధ్యేయం: గొట్టిపాటి లక్ష్మి

**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు పాలాభిషేకం**

దర్శి, మేజర్‌న్యూస్: ప్రజల అవసరాలకు అనుగుణంగా, సౌలభ్యమైన పాలన అందించే లక్ష్యంగా కూటమి పాలన సాగుతుందని మరోసారి రుజువైందని దర్శి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశం జిల్లాలోని కొనసాగించడం ఎంతో ఆనందకరమైన తీపి కబురుగా చెప్పారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ నారా లోకేష్ బాబు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పాలన సౌలభ్యం నేపథ్యంలో అద్దంకి రెవెన్యూ డివిజన్లో దర్శి కొనసాగే విధంగా కూడా సంబంధిత అధికారులతో ప్రభుత్వంతో మాట్లాడుతున్నట్లు వివరించారు. ప్రజల హర్షధ్వానాల మధ్య స్థానిక గడియార స్తంభం సెంటర్లో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యా మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# పోతిరెడ్డి తిరుపతిరెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో పడిపూజ

**ప్రత్యేక పూజలు చేసిన తిరుపతిరెడ్డి కుటుంబ సభ్యులు**




పామూరు, మేజర్‌న్యూస్ : పట్టణం నడిబొడ్డున ఉన్న శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవస్థానంలో కనిగిరి నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, కుటుంబ సభ్యులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. స్వామి సన్నిధిలో కీర్తనల మధ్య పడిపూజ నిర్వహించారు. మాలలు ధరించిన స్వాములకు రాత్రి బిక్ష ఏర్పాటు చేశారు. పోతిరెడ్డి తిరుపతిరెడ్డి సతీమణి నాగేంద్రమ్మ, కుమార్తె వినోదిని, కుమారుడు హర్షవర్ధన్‌స్వామి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు చిమటా పట్టాభి స్వామి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com


# ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం



అద్దంకి, మేజర్‌న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన అద్దంకి పట్టణంలో బుధవారం 76వ రాజ్యాంగం ఆమోద దినోత్సవ కార్యక్రమాన్ని ఏపీ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ మైనారిటీస్ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని భవానీ కూడలి వద్ద ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు ట్రెజరర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు ఆటో యూనియన్ అధ్యక్షులు చక్రవర్తి చందు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడ నుండి 35 ఆటోలలో బంగళా రోడ్ అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహం మీదుగా పోలీస్ స్టేషన్ పాత గాంధీబొమ్మ సెంటర్ రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా తిరిగి భవానీ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే అద్దంకి ని ప్రకాశం జిల్లాలో కలపడం రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మొదటి సమావేశం అంబేద్కర్ భావనంలోనే జరిగిందని అవి కూడా ఈ తరుణంలో జరగడం శుభసూచికమని, కృషిచేసిన ప్రజా సంఘాల వారికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక సభ్యులు బందారు చంటిబాబు అంకం నాగరాజు, జ్యోతి చంద్రమౌళి, ఉబ్బ దేవపాలన, తాళ్లూరి బాబురావు, కట్ల నాగేశ్వరరావు, మన్నం త్రిమూర్తులు, తదితరులు ఉన్నారు.



## ఘనంగా రాజ్యాంగ ఆమోద దినోత్సవం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం 76వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కూచినపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఓగిబోయిన వెంకట్ యాదవ్, అడవులదీవి మాజీ సర్పంచ్ సొంటి శ్రీనివాసరావు, కూచిపూడి మోహన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కుమార్ స్వామి, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మీకాంతమ్మ, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, పంచాయత సిబ్బంది పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల తలరాతను మార్చిన భారత రాజ్యాంగం



చీరాల, మేజర్‌న్యూస్: అణగారిన వర్గాల తలరాతను మార్చిన మహా గ్రంథమే భారత రాజ్యాంగం అని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు. భారత రాజ్యాంగ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చీరాల ముక్కోణం పార్క్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి అర్పించారు. ఈ సందర్భంగా జిలాని మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అనే ఆయుధంతోనే నేడు వెనకబడిన వర్గాలు విద్యా వైద్యం రాజకీయ రంగాలలో సమాన హక్కులు పంపగలుగుతున్నాని చెప్పారు. పేద కుటుంబాలలో పుట్టిన అనేకమంది ప్రజలు పెద్ద పెద్ద హోదాలలో ఉన్నారంటే దానికి కారణం రాజ్యాంగమే అని అన్నారు. ఇటువంటి గొప్ప రాజ్యాంగంలోని అంశాలను తూచా తప్పకుండా పాటించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందని చెప్పారు. అంబేద్కర్ను ఆయన రాసిన రాజ్యాంగాన్ని ప్రపంచ దేశాలు గౌరవించాయి అంటే.. భారత రాజ్యాంగం ఎంత గొప్పదో అర్థం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో రెహమాన్, సాహెబ్, గురవయ్య, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



## భట్టిప్రోలులో రాజ్యాంగ ఆమోద దినోత్సవం

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: 75 వ భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం వెలుగు ఏ పి ఎం గుడిమెట్ల శ్రీమన్నారాయణ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సాతులూరి వెంకటరమణ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలాభిషేకంచేసి నివాళులర్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో విజయబాబు,ఏవో జలజ,ఏ పీ ఓ శివపా ర్వతి,హౌసింగ్ ఏఈ రావూరి సౌమ్యశ్రీ,సీసీ లు హనోక్, రజనీకుమారి,నరేంద్ర,ఎం ఎస్ ఏ శిరీష స్టేట్ సి ఆర్‌పిలు అనూరాధ,సరిత వివో ఏ లు ఎస్ హెచ్ జి మహిళలు మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## చీరాల అంబేద్కర్ సర్కిల్‌లో...

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల, నవంబర్ 26: రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకుని చీరాల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం,ప్రజావేదిక నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి రాజ్యాంగ విలువలను సమాజంలో స్థిరపరచడంలో అంబేద్కర్ అపూర్వమైన పాత్ర పోషించారని నాయకులు ఈ సందర్భంగా స్మరించారు. సీపీఎం చీరాల డివిజన్ కార్యదర్శి బాబురావు, ప్రజావేదిక వ్యవస్థాపక కార్యదర్శి గుమ్మడి ఏసు రత్నం, గుమ్మడి రత్న ప్రకాష్, జయరాజు, గోసాల సుధాకర్ తన్నీరు విజయ్ పాల్గొన్నారు.

## తోటవారిపాలెంలో భారత రాజ్యాంగ దినోత్సవం



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చీరాల మండలం తోటవారిపాలెం గ్రామంలో బుధవారం 69 వ భారత రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూటమి నేతలు,దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగంలో బలహీన వర్గాలకు ప్రాధాన్యత మరియు పేద వర్గాలకు రాజ్యాంగంలో ఆయన కల్పించిన ప్రాముఖ్యతను కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, జనసేన పార్టీ ఉమ్మడిప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు తిరుమల శెట్టి హనుమయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు సలగల సహాయాషువ, మరియు జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాణానికి మహనీయుల స్ఫూర్తి దోహదం

నగరం, మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి, పట్టుదల కారణంగా రాజ్యాంగ నిర్మాణానికి ఎందరో మహనీయుల స్ఫూర్తి దోహదపడిందని ఖాజీపాలెం కెవిఆర్ కెవిఆర్ అండ్ ఎంకెఆర్ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగాధిపతి వెన్న నారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో నిర్వహించిన 76వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమైక్యత, సమగ్రత పెంపొందించేందుకు రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎంవి శివయ్య, ఎస్.కె. మస్తాన్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పది



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యంపీజే ఏపి రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా గర్వించదగ్గ రాజ్యాంగం ఒక్క భారతదేశంలోనే ఉందని, ఎన్నో భాషలు, సాంస్కృతిక, మతాలను దృష్టిలో ఉంచుకుని, రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజుల పాటు 199 రాజ్యాంగ నిపుణుల కమిటీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చైర్మన్ అధ్యక్షతన లిఖిత పూర్వకంగా తయారైందన్నారు. ఈ కార్యక్రమంలో యంపీజే మార్కాపురం పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి, ఉపాధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, నాయకులు షేక్ అమీర్, నూర్ ముహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో...

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల మండలం దేవాంగపురిలోని శంకరయ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.1949న నవంబరు 26న మన రాజ్యాంగం ఆమోదించబడినదని, 2015 నుండి అధికారికంగా రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రధానోపాధ్యాయులు బి. సుభాషిణి తెలిపారు. ఈ సందర్భంగా రాజ్యాంగ విలువలను ప్రతి వ్యక్తి గౌరవించాలని చెప్పు రాజ్యాంగం మన కిచ్చిన ప్రాథమిక హక్కులను, ప్రాథమిక విధు లను, ఆదేశ సూత్రాలను గుర్తు చేశారు. ఉపాధ్యా యులు వి.నీలిమ, పి.ప్రసన్న కుమారి, యమ్. రత్నమాణిక్యం , ఎస్.లక్ష్మి , తల్లిదం డ్రులు పాల్గొన్నారు.



## జిల్లా పరిషత్ పాఠశాలలో ...

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 76వ భారత రాజ్యాంగ ఆమోదం దినోత్సవాన్ని బుధవారం నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని, విద్యార్థులు, ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా, స్పీకర్‌గా వారి పాత్రలను నిర్వహించి అసెంబ్లీ జరిగే విధానాన్ని కళ్లకు కట్టినట్లుగా చూపించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు చక్కగా నిర్వహించారు. విద్యార్థినీ ,విద్యార్థులను, ఉపాధ్యాయులను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ అభినందించారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేర్చుకోవాలి



రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలు కనుగొనంగా నడుచుకుంటూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. బుధవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవ పురస్కరించుకొని పంచాయితీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ వసుమతి మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కొరకు రాజ్యాంగం రచించి భారత దేశ ఔనత్యాన్ని ఇతర దేశాలకు చాటి చెప్పారని అన్నారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిడిపిఆర్డి ప్రసాదు కనపర్తి రవికిరణ్ పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతేరాజుగా కూటమి ప్రభుత్వం చేయూత: టిడిపి



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుసంక్షేమం లక్ష్యంగా రైతేరాజుగా అన్నదాతకు అండగా రైతులకోసం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు మండల టిడిపి నాయకులు అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అదేశాలమేరకు రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమం బుధవారం మండలంలోని వి.బైలు, బోయమడుగుల పంచాయతీల్లో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల రైతులతో సమావేశమై రైతును రాజుగా చేయాలని కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొందించినట్లు అన్నారు. అదేవి ధంగా ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ప్రాజెక్టులు పూర్తిచేస్తున్నట్లు, చిరుదాన్యాల సాగుకు ప్రకృతి వ్యవసాయం అమలు చేయాలని వ్యవసా యానికి సాంకేతికతను ఉపయోగించి అగ్రిటెక్ ప్రోత్సహిస్తున్నట్లు ప్రభుత్వం పంటకు గిట్టుబాటు ధర కల్పించి మద్దతుధర చెల్లించి కొనుగోలుకు ప్రత్యేకకృషి చేస్తున్నట్లు పాడిపశు రైతుల ఆర్థిక సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు రైతులకు వ్యవసాయ పథకాలు ప్రవేశపెట్టి అమలుచేసి రైతులను రారాజులుగా తీర్చిదిద్దాడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు టిడిపి నాయకులు అన్నారు. ఈసందర్భంగా వ్యవసాయ రంగంలో పథకాలు గురించి వ్యవసాయ సిబ్బంది రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్,పిఏసియస్ అధ్యక్షుడు చెరుకు పల్లె వెంక టరెడ్డి, మండల తెలుగుయువత అధ్యక్షు డు కామన బోయిన వెంకట స్వామి (సర్పంచ్), నాయకులు యన్.సి.మాల కొండయ్య, కోనంగి వెంకటకొం డయ్య,బత్తుల వెంకటాద్రి, పాలకొల్లు వెంకటరెడ్డి, సారెవెంకట సుబ్బయ్య, జమకాల బ్రదర్స్, మహ బూబ్ బాషా,బొర్రాజు నారాయణ (రష్యా), నాగభూషణం, కోటగిరిప్రసాద్, రమణారెడ్డి, వ్యవ సాయ సిబ్బంది, స్థానిక రైతులు, నాయకులు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.



## సమస్యలను పరిష్కరించడం కోసమే రైతన్న మీకోసం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రైతన్న సమస్యలను తక్షణమే పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్ విజయరాజు తెలియజేశారు. బుధవారం మండలములోని కూచినపూడి సచివాలయ ఆవరణలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపిన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత, పంటలు సాగు, ఆగ్రవెక్ ఫుడ్ ప్రాసెసింగ్ ప్రభుత్వం నుండి పెట్టుబడి సాయం మొదలగు అంశాల గురించి తెలియజే శారు. అలాగే చిరుధాన్యాలు సాగును కూడా రైతులు సాగు చేయాలని రసాయన ఎరువులు వాడకాన్ని కూడా తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని రైతులందరూ చేపట్టాలని సూచించారు. రానున్న ఐదు ఏళ్లలో రైతులను రాజులుగా మార్చే లాగా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేస్తుందన్నారు. రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వేణు కూచినపూడి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు కేసన ఎల్లారయ్యా, గ్రామ వ్యవసాయ ఉద్వాన వన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ కార్యాలయంలో అంబేద్కర్‌కు నివాళి

రేపల్లె, మేజర్‌న్యూస్: రాజ్యాంగం మనకు గొప్ప కర్తవ్య బోధ చేస్తోందనీ తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలిపారు.బుధవారం స్థానిక కార్యాలయంలో భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పెదలంక రాంబాబు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భాస్వరం ఎరువులు దుక్కి లోనే వేసుకోవాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: భాస్వరం ఎరువులు దుక్కి లోనే వేసుకోవాలని ఉద్యాన అధికారిణి ఎస్ దీప్తి అన్నారు. నాగుల పాడు మరియు వేలమూరి పాడు గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగం గా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న మరియు శనగ పంట సాగు చేసే రైతులు ముందుగా భాస్వరం ఎరువులు దుక్కి లోనే వేసుకోవాలని, 25 రోజుల తరువాత భాస్వరం ఎరువులు వాడకం వలన ఉపయోగం ఉండదని తెలిపారు. శనగ విత్తనాలకు ట్రైకోడెర్మావిరిడి ద్వారా విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ ద్వారా కొబ్బరి సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు చాందిని పాల్గొన్నారు.



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్ఫ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ టి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాలన్నారు. తహశీల్దార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ జియల్ సుధారాణి అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులచే రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞ చేయించారు. అధ్యాపక ఆధ్యాత్మికేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ద్రవజీవ అమృతం తయారు చేస్తున్న మహిళలు



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రసాయన ఎరువులపై ఆధారపడకుండా జీవన ఎరువులు మరియు ప్రకృతి వ్యవసాయం ద్వారా లభించే ఘన జీవామృతం, ద్రవ జీవ అమృతం బీజా అమృతంతో వ్యవసాయం చేసినట్లయితే ఖర్చులు తగ్గడమే కాకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ మండల కో ఆర్డినేటర్ వేమినేడి శివకుమారి తెలియజేశారు. బుధవారం రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంలోను కూచినపూడి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ద్రవ జీవ అమృతం తయారు చేయటం జరిగింది. ద్రవ జీవ అమృతం 5రోజులలో తయారవుతుందని 15 రోజులలోపు వాడుకోవాలని నీటి ద్వారా 200 లీటర్లు పారించి స్ప్రేయింగ్ కు ఒక ఎకరానికి 20 లీటర్లు పిచికారి చేయాలన్నారు. వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు మాట్లాడుతూ రసాయన పురుగుమందులు లేని కూరగాయలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమ ంలో టిడిపి నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, రేపల్లె డివిజన్ ఇంచార్జ్ బీవీ. శ్రీనివాసరావు, ఎన్ ఎఫ్ ఏ, ఎఫ్ఎం టి, శివకుమారి ,సంధ్యారాణి ,పద్మజ ,రైతులు పాల్గొన్నారు.

## రాజకీయ ఆర్థిక సాంఘిక లక్ష్యాలకు రాజ్యాంగం ఓ దిక్సూచి



రేపల్లె, మేజర్‌న్యూస్: దేశానికి రాజకీయ, ఆర్థిక , సాంఘిక లక్ష్యాలను సమానత్వాన్ని సాధించటం కోసం వక్రీకరణలకు తావు లేకుండా సూటిగా దిశా నిర్దేశం చేసే ఒక రాజ్యాంగం కావాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన ఘనత ఆయనకే దక్కిందని వి సి కె రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. జే. విద్యాసాగర్ అన్నారు. బుధ వారం సాయంత్రం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ వద్ద రాజ్యాంగ ఆమోద దినోత్సవ సభ దళిత నాయకులు చెరుకూరి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో విద్యా సాగర్ మాట్లాడుతూ దేశంలోని ఒక వర్గం ప్రజలు మరో వర్గం మీద పెత్తనం చేయడానికి వీలు లేకుండా, దోపిడీ చేయడానికి అవకాశము లేకుండా అన్ని రంగాల్లో సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పరిడవిల్లే సమాజ నిర్మాణానికి ఆ రాజ్యాంగం మార్గదర్శి అయిందన్నారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నిర్వాహణ కమిటీ అందె శ్యామ్, వి సి కె పార్టీ నాయకులు ఎంబేటి జయరాజ్, బొంతు రమణ, మిడసల ఆదినారాయణ, కూరపాటి మాణిక్యరావు, టి వెంకట్, బత్తుల నాగరాజు,నున్నా అరవింద్, ఇమ్మిడిశెట్టి సుభాషిని, గుర్రముచ్చు విజయరాజు, కట్టా నరసింహ, అల్లపు నీలాంబరం, చందోలు సురేష్, ఎడ్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాబంధు ప్రగడ కోటయ్య వర్ధంతి వేడుకలు



చీరాల, మేజర్‌న్యూస్: బుధవారం ప్రజా బంధు ప్రగడ కోటయ్య 30 వ వర్ధంతి సందర్భంగా చీరాల పట్టణంలోని కాంస్య విగ్రహం వద్ద దామర్ల శ్రీకృష్ణ ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బొక్క పరంజ్యోతి , జంజనం శ్రీనువస రావు , డాక్టర్ హైమ సుబ్బా రావు , గోశాల ఆశీర్వాదం , చుండూరు వాసు , మాచర్ల మోహన్ రావు లు మాట్లాడుతూప్రగాఢ కోటయ్య చేనేత సోసైటీలను ఏర్పాటు చేసి చేనేత పరిశ్రమకు భరోసా కల్పించారని , చీరాలకు మూడుసార్లు ఎమ్మెల్యే గా , ఒక్కసారి ఎమ్మెల్సీ గా చేసి చీరాల ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు చేశారన్నారు . కార్యక్రంలో గొర్రెపాటి రవి కుమార్ , కుంచాల పుల్లయ్య , వాసు, వంశి, దానియేలు , కాటి మార్క్ , చేనేత నాయకులూ, కార్య కర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## విద్యార్థులకు శక్తి టీం అవగాహన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా, చీరాల మండలం దేవాంగపూరిలో శంకరయ్య మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో పోలీసు శాఖ నుండి శక్తి టీమ్ ఏ.హరిబాబు టీం ఇన్ చార్జ్ , కే. సుబ్బారావు కానిస్టేబుల్ , సందర్శించి" గుడ్ టచ్ బి బ్యాడ్ టచ్" , నైతిక విలువలు మొదలగు అనేక విషయాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠ శాల ఉపాధ్యాయులు వి.నీలిమ, పి. ప్రసన్న కుమారి, యు. ఉమాదేవి, ఆర్. రత్నకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

వేటపాలెం, మేజర్‌న్యూస్: దేశంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం భారత రాజ్యాంగం గొప్పతనమని మండల ప్రత్యేక అధికారి చిట్టిబాబు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో 76వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల అర్పించి ఆయనకు నివాళులు ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్ బాబు, ఏపీఎం కే. అంజిబాబు, వెలుగు సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దుప్పట్లు పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని నాలుగో వార్డ్ ఎన్ఎస్పి కాలవ కట్టపై నివాసం ఉంటున్న పేద వృద్ధులు, వితంతువులకు నాలుగో వార్డ్ కౌన్సిలర్ మాగులూరి తిరుపతమ్మ గోపాలకృష్ణమూర్తి మంగళవారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేశారు. కాలవ కట్టపై మంగళవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో 30 మంది వృద్ధులు వితంతువులకు దుప్పట్లు అందజేసినట్లు కౌన్సిలర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు వెంకటరత్నం, తదితరులు ఉన్నారు.

# క్రీడలతోనే మానసికోల్లాసం: పెరీరాస్ కరస్పాండెంట్





చీరాల, మేజర్‌న్యూస్: చీరాల:క్రీడలతోనే మానసికోల్లాసం శారీరక ధారుఢ్యం లభిస్తుందని పెరీరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ జెరార్డ్ అన్నారు..బుధవారం పెరీరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఆవరణంలో పెరీరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ మూడో టోర్నమెంట్ సందర్భంగా విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గెరార్డ్ పెరీరాస్, ప్రిన్సిపాల్ సుప్రసన్నా మాట్లాడుతూ చదువుతోపాటు ఆటలలో సైతం రాణించినప్పుడే విద్యార్థులు పరిపూర్ణ వ్యక్తులుగా ఎదుగుతారని, శారీరక ఎదుగుదలకు ఆటలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. పెరీరాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతోపాటు ఆటలలో సైతం విద్యార్థులు రాణించేలా తమ వంతు కృషి చేస్తున్నామని ఈ ఆటల పోటీల్లో 8 కబడ్డీ,క్రికెట్ టీంలు పాల్గొంటున్నాయని అన్నారు. ఆటలపై ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ పాఠశాలల తరఫునుంచి పేర్లు ఇవ్వవచ్చని గెలుపొందిన విజేతలకు బహుమతులు లభిస్తాయని అన్నారు. కబడ్డీ క్రికెట్ రెండు పోటీలు జరుగుతాయని మైదానాలు సిద్ధంగా ఉన్నాయని నవంబర్ ,28,29 తేదీలలో జరిగే పోటీల్లో క్రీడాకారులు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు..నేటి ఆధునిక జీవితంలో పిల్లలు సెల్ ఫోన్ లకు పరిమితం అయిపోయారని తల్లిదండ్రుల సైతం విద్యార్థులను ఆటల పోటీల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జయలక్ష్మి, పి ఈ టి గూడూరు శాంతి వరప్రసాద్ ,ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు..



## ద్విచక్రవాహనాలకు బహిరంగ వేలం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ప్రకాశం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, బాపట్ల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, చీరాల సిబ్బంది పలు కేసులలోని సీజ్ చేయబడిన వాహనములకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, చీరాల ఆవరణంలో బహిరంగ వేలము నిర్వహించడం జరిగింది. చీరాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది ఆధ్వర్యంలో మొత్తం 02 వాహనములకు వేలము నిర్వహించగా 02 వాహనములు వేలము నిర్వహించారు. వేలంలో విక్రయించిన వాహనముల వివరములు:Ashok Leyland Bearing No.AP26TC 8469 వేలం ధర 2,80,000/- కాగ 3,40,000/- ధర పలికినది. Hero Pleasure Plus Scooty Bearing No. AP 40=6544 వేలం ధర 39,000/- కాగ 41,000/- ధర పలికినది.



## ప్రతి పెన్షనరూ నవంబర్ 30 లోపు లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వాలి: తాండ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: పెన్షన్ తీసుకునే ప్రతి ఒక్కరూ ఈ నెలాఖరు లోపు అనగా నవంబర్ 30 వ తారీకు లోపు మీ మీ బ్యాంకు లలో లైఫ్ సర్టిఫికెట్ ను (జీవన ప్రమాణ పత్రం) జమ చేయకపోతే డిసెంబర్ నెల నుండి పెన్షన్ ఆగి పోతుంది అని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బుధ వారం తెలియ జేశారు. బాపట్ల పట్టణం విజయలక్ష్మి పుర ంలోని బాపట్ల అసోసియేషన్ కార్యాలయంలో లైఫ్ సర్టిఫికె ట్ లు ఇస్తున్న ప్రక్రియను రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశి వరావు పర్యవేక్షించారు. రాష్ట్ర కమిటీ గౌరవ సలహా దారులు సుంకర శేషగిరిరావు బాపట్ల జిల్లా అసోసియేషన్ కోశాధికారి షేక్ నిజాముద్దీన్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజాభివృద్ధికి కృషి చేయాలి





రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి సమాజంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు అని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య అన్నారు బుధవారం ఏపీ ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బేతపూడి పంచాయతీలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల్లో సాధారణంగా కనిపించే షుగర్ (దయాబెటీస్) బ్లడ్ ప్రెజర్ మీద ప్రత్యేక దృష్టితో పరీక్షలు రోగులను పరిశీలన చేసి అవసరమైన మందులు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ వసంతం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి డా. ఎం. దాసు వాలంటీర్లను గ్రూపులుగా విభజించి, ఇంటింటికీ వెళ్లి గ్రామస్థులను శిబిరానికి రావడానికి ప్రోత్సహించారు. వారి ప్రోత్సాహంతో పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరంలో పాల్గొని వైద్య సేవలను పొందారు.



## జాతీయ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు 1,2&3 ఆధ్వర్యంలో బుధవారం జాతీయ రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు . ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా పొలిటికల్ సైన్స్ విభాగపు అధిపతి విశ్రాంతి అధ్యాపకులు డాక్టర్ బి శాంతారామ్ ముఖ్యఅతిథిగా హాజరైనారు . ఈ సందర్భంగా ఆయన రాజ్యాంగ దినోత్సవం గురించి మాట్లాడుతూ రాజ్యాంగ ప్రతి ఆవిష్కరణ ఎందరో నాయకుల కృషి ఫలితం అని, రాజ్యాంగంలో పొందుపరిచిన కొన్ని విషయాలు తెలియజేస్తూ ప్రతి పౌరునికి రాజ్యాంగం పట్ల అవగాహన ఉండాలని తెలిపారు . ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రమాదేవి గారు మాట్లాడుతూ దేశంలో ఉన్న వివిధ ప్రాంతాలు,జాతులు, కులాలు , మతాలు మరియు భాషలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగ ప్రతిని అందరి ఆమోద యోగ్యం తో రచించారని తెలిపారు . కార్యక్రమంలో విద్యార్థులందరూ రాజ్యాంగ పరిరక్షణ పై ప్రతిజ్ఞ చేశారు కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఆమోద దినోత్సవం ప్రజాస్వామ్య పునాది



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారత ప్రజాస్వామ్య చరిత్రలో నవంబర్ 26 ఒక సువర్ణాక్షరాల్లో నిలిచిపోయే తేదీ. 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగ సభ స్వీకరించిన రాజ్యాంగం, స్వతంత్ర భారత భవిష్యత్తు నిర్మాణానికి దిశానిర్దేశం చేసింది. ఈ రోజును రాజ్యాంగ ఆమోద దినోత్సవంగా జరుపుకోవడం ప్రతి భారతీయుడికి గౌరవం, గర్వకారణం అని భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ రాజు బుధవారం అన్నారు.వినయ్ రాజు మాట్లాడుతూ 1946లో ఏర్పాటు చేసిన రాజ్యాంగ సభ ఒక గొప్ప చర్చాసభ. అద్భుతమైన దూరదృష్టి, విశాల దృష్టికోణం, వివేచన ఇవన్నీ కలబోసి రూపొందించబడిన మహత్తర గ్రంథం మన రాజ్యాంగం. మొత్తం 2 సంవత్సరాలు 11 నెలలు 18 రోజుల నిరంతర శ్రమతో రూపొందిన ఈ రాజ్యాంగానికి ప్రధాన శిల్పి డాక్టర్ బి . ఆర్.అంబేద్కర్. ఆయన సమనత్వం, స్వేచ్ఛ, న్యాయం, సోదరత్వం వంటి విలువలను రాజ్యాంగ హృదయంలో నాటారు అని తెలిపారు. రాష్ట్ర విధాన దిశానిర్దేశకాలు సంక్షేమ రాష్ట్రానికి దేశానికి నిర్మాణానికి పునాది వేస్తాయి అని భీమార్మి బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినాయరాజు కొనియాడారు.



## ప్రాథమిక విధులు ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలి

నగరం, మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రూపొందించిన ప్రాథమిక విధులు ప్రతి భారత పౌరుడు సద్వినియోగం చేసికోవాలని స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 76వ రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథం, మానవత్వం, జిజ్ఞాస, సంస్కరణల భావనను పెంపొందించు కోవాలన్నారు. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకుని న్యాయాన్ని, స్వేచ్ఛను, సమానత్వాన్ని చేకూర్చేందుకు దోహదపడిందన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంఇఓ గంటా వీరాంజనేయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చాన్‌బాషా, డిప్యూటీ ఎంపీడీఓ డి. శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పార్టీ నేతలతో ఏఐసీసీ పరిశీలకులు షారద్ ఆహేర్ సమావేశం



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత నిర్మాణం కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ పరిశీలకులు షారద్ ఆహేర్ బుధవారం బాపట్లలో పర్యటించారు. ఈ సందర్భంగా చీరాల మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ మర్యాదపూర్వ కంగా కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలి కారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అన్ని విభా గాల నాయకులతో షారద్ ఆహేర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి సారథ్యంలో ఆంధ్రరాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను పార్టీ నాయకులకు కార్యకర్తలకు వివరించారు.



## చేనేత పితామహుడు, ప్రజాబంధు ప్రగడ కోటయ్య

రేపల్లె, మేజర్‌న్యూస్: తన జీవితకాలం అంతా చేనేత పరిశ్రమ మనుగడ కోసం నిరంతరం కృషి చేసిన మహానుభావుడు ప్రగడ కోటయ్య అని రేపల్లె చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు పట్టెం శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మాజీ రాజ్యసభ సభ్యులు చేనేత పితామహులు ప్రగడ కోటయ్య 30వ వర్ధంతి పురస్కరించుకుని చేనేత సహకార సంఘం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా పట్టెం మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎంపీగా పనిచేస్తూ చట్ట సభలలో చేనేత వాణి వినిపించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కోసం అనేక పథకాలు అమలు చేయడం కోసం సలహాలు, సూచనలు ఇవ్వటమే కాక వాటి అమలుకు అనేక ఉద్యమాలు, సత్యాగ్రహాలు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇసుకపల్లి చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు కొతరపు నాంచారరావు, ప్రముఖ న్యాయవాది, మాజీ ఏ జి పి జొన్నాదుల నాగరాజు, నారాయణ, రామమోహనరావు, పడవల గోపీచంద్, అడిగోపుల రాంబాబు, ఇసుకపల్లి చేనేత సహకార సంఘం మేనేజరు కొతారపు శోభన్ బాబు, అదిగోపుల చాముండి ప్రసాద్, పట్టెం లీలాకృష్ణ, భట్టు వేంకటేశ్వర రావు, మాచర్ల శ్రీనివాసరావు, వంగర కిరణ్, పండు, రేపల్లె చేనేత సహకార సంఘం మేనేజరు చేనేత కార్మికులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా దత్త జయంతి ఉత్సవాలు ప్రారంభం



వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం-కొత్తపాలెం రోడ్డులోగల దత్తక్షేత్రంలో శనివారం ఉదయం దత్త జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ దత్తాత్రేయ స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం కళశాలతో శోభాయాత్ర నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కలశ పూజలు చేయగా, తరువాత హోమం, సుబ్రహ్మణ్య అష్టకం, గోపూజలను వైదిక విధానాలతో నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో క్షేత్ర కన్వీనర్ కె. ప్రమీలా దేవి, అధ్యక్షులు ప్రతి వెంకట సుబ్బారావు, కార్యదర్శి నున్నా శివ ప్రసాద రావు, కరణం మురళీకృష్ణ, బండ్ల చంద్ర, మురళీ, భారతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## చిలుకూరుపాడులో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిలుకూరుపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.అనురాధ ఆధ్వ ర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు బత్తుల నాగేంద్రవదన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు 35 అంశాలకు సంబంధించి సోషల్ స్టడీస్ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగిందన్నారు. మాక్ అసెంబ్లీ జనాలతో అద్భుతంగా నిర్వహించారు. గ్రామస్తులు కంచర ప్రసాద్ విద్యార్థులకు నగదును పారితోషికం ప్రకటించడం జరిగిందన్నారు. విద్యార్థులు నాటికలు పాటలు ఏకపాత్రాభినయాలు చేసే అద్భుతంగా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించినట్టు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఉపాధ్యాయులందరి సహకారంతో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అన్ని కార్యక్రమాలను చేపట్టారని ఎంఈఓ తెలిపారు.

## ఎన్‌వివి కండ్రికలో స్వామిత్రపై గ్రామసభ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్:ప్రభుత్వం గ్రామాలలో ప్రజలకు ప్రతిష్ఠాత్మ కంగా చేపట్టిన స్వామిత్ర సర్వేపై చేపట్టిన గ్రామసభ డిప్యూటీ ఎంపీడీవో కామేశ్వర ఆధ్వర్యంలో బుధవారం చేపట్టారు. ఈ కార్యక్రమంకు ఎంపీడీవో ఎంవి రమణమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో ఎన్ని గృహాలకు స్వామీ మిత్ర సర్వే పూర్తి చేశారు. వాటి వల్ల పెండింగ్లో ఏమైనా ఉన్నా యా సమస్యలు ఏమైనా ఉన్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. అయితే చిన్నపాటి సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కారం మార్గం ద్వారా చేసుకుని ఈ స్వామి మిత్ర సర్వే ద్వారా ప్రభుత్వ నుంచి సదుపాయాలు పొందవచ్చని వీళ్ళందరికీ త్వరలో ఐడెంటి కార్డు అందజేస్తారని మరోసారి గుర్తు చేశారు. పంచాయతీ సర్పంచ్, విఆర్వోలు,పంచాయతీకార్యదర్శి పాల్గొన్నారు.

## కామేపల్లిలో 'రైతన్న మీకోసం'



జరుగుమల్లి, మేజర్‌న్యూస్:సేంద్రియ వ్యవసాయం మద్దతు ధరలు పాడి పంటలు అభివృద్ధి మీద అవగాహన కల్పించి ప్రతి రైతు రైతన్న మీకోసం సర్వే కార్యక్రమం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీవిశ్వనాథ్ పేర్కొన్నారు. బుధవారం మండలపరిధిలోని కామేపల్లి గ్రామంలో రైతు నాయకుడు పి.పెదబాబు సమక్షంలో రైతన్న మీకోసం కార్యక్ర మం చేపట్టడం జరిగిందన్నారు. రైతులు కోసం ప్రభుత్వం ఎన్నో సబ్సిడీ రాయితీ లు అందిస్తున్నారని వాటిని ఉపయోగించుకోవాలని మరోసారి గుర్తు చేశారు.

## అట్టహాసంగా కదిరి నూతన కార్యాలయానికి శంకుస్థాపన

కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ వైసీపి పరిశీలకులు కదిరి బాబురావు కనిగిరి పట్టణంలోని పామూరు రోడ్డులో గల హెరిటేజ్ పాల డైరీ ఎదురుగా బుధవారం తన నూతన కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో కనిగిరి వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ వైయం ప్రసాద్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి, మాణిక్యరావు, హెచ్ఎం పాడు ఎంపీపీ గాయం సావిత్రి, కనిగిరి, హెచ్ఎంపాడు, సియస్‌పురం మండల పార్టీ అధ్యక్షులు మడతల కస్తూరి రెడ్డి, ఎక్కంటి శ్రీనివాసులు రెడ్డి, పాలగుళ్ల మల్లికార్జున రెడ్డి,జడ్పీటీసీ ఒకేరెడ్డి, జయరామిరెడ్డి దంపతులు ,మాజీ యంపిపి భువనగిరి వెంకటయ్య, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు గూడూరి అబ్రహం లింకన్, చింతం శ్రీను, డాక్టర్ పెరుగు మురళి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ కార్పెంటరీ మిషన్ ప్రారంభం

కొండేపి, మేజర్‌న్యూస్: శ్రీవెంకటేశ్వర ఉడ్‌వర్క్స్ యూనిట్‌ని బుధ వారం డిఆర్‌డిఏ వెలుగు –ఎస్‌బిఐ కొండేపి వారి సహకారంతో పిఎంఈజీపి స్కీమ్ ద్వారా సబ్సిడీ కార్పెంటరీ మిషన్ కొండేపిలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.నారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ గొర్రెపాటి రామయ్య చౌదరి ప్రారంభి ంచారు. యూనిట్ లబ్ది దారులు ముసునూరి శేషమ్మ, వెంకటేశ్వర్లును అభినందించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ డిపియం డి.దానం, మండల ఏపిఎం బి.గోపీనాథ్, మండల నాయకులు కె.వసంత నారాయణ స్వామి, కృష్ణారెడ్డి, సుబ్బరామయ్యా, నరసారెడ్డి, సిసిలు మల్లికార్జున, కృష్ణారెడ్డి, గోవిందమ్మ రామానుజులు, రమణమ్మ, విఓఎలు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడం దళిత బహుజనుల బాధ్యత: నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రసాదించిన భారత రాజ్యాంగాన్ని దళిత బహుజనులు పరిరక్షించుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో అంబేద్కర్ రాజ్యాంగ 76వ ఆమోద దినోత్సవ సందర్భంగా జరిగిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడారు. ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్షులు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, పత్రా బంగారం తదితరులు పాల్గొన్నారు.

## వైద్యశిబిరాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### – ఆయుర్వేద వైద్యాధికారి పుండరీకాక్షరావు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరంను ప్రజలు సద్వినియోగం చేసుకుని మంచి అరోగ్యవంతులుగా ఉండాలని ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ పుండరీకాక్షరావు అన్నారు. బుధవారం మండలంలోని చెర్లోపల్లె పంచాయతీ ఏకునాంపురం గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో సుమారు 75మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రజలు మంచిపోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడప్పుడు వైద్యపరీక్షలు చేయించుకోవాలని ఆరోగ్యంపట్ల తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ పుండరీకాక్ష రావు, సిబ్బంది మజూర్ అహ్మద్, దావుద్ ఖాజా, స్థానికులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి

పామూరు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలో ఆర్టిసి బస్ స్టాండ్ వద్ద ఉన్న రాజ్యాంగ రూపకర్త భారత రత్న బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఎంపీడీవో యల్.బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శి జి.అరవింద రెడ్డి, పట్టణ టిడిపి ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, టిడిపి మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు కావేరి రసూల్, విద్య కమిటీ ఛైర్మన్ గుత్తి కొండలరావు, నాయబ్ రసూల్, ఇర్రి శ్రీనివాసులు రెడ్డి, మాలపాటి వెంకటేశ్వరరెడ్డి తదితల పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## తొర్రగుడిపాడులో 'రైతన్న మీకోసం'



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలోని తొర్రగుడిపాడు గ్రామంలో "రైతన్న మీకోసం" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ఎస్ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పినటు వంటి పంచ సూత్రాలు గురించి వివరించారు. నీటి భద్రత రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసుకోవా లని తర్వాత సమర్థ నీటి నిర్వహణతో అన్ని ప్రాజెక్టులు నింపుతామని, డిమాండ్ ఆధారిత పంటలు, సమాజంలో నేడు మారుతున్న ఆహారపు అలవాట్లకు సాగు పద్ధతులు మార్చుకోవాలని పంట మార్పిడి పాటించాలని రాగులు ,జొన్నలు చిరుధాన్యాలు సాగు మరింత పెంచాలని తెలియజేశారు. అగ్రిటెక్ సాగుకు టెక్నాలజీ తోడైతే ఇక మన రైతుకు తిరుగొన్నదని అందుకే అగ్రి టెక్నో ప్రోత్సహిస్తున్న, పంటలకు విలువ పెరగాలంటే ఫుడ్ ప్రాసెసింగ్ జరగాలని ప్రభుత్వం నుంచి మద్దతు రైతులకు పెట్టుబడి సహాయంగా అన్నదాత సుఖీభవ మరియు పిఎం కిసాన్ పథకం కింద రెండు విడతల్లో ఒకరికి 14000 చొప్పున రైతులు ఖాతా నందు జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒంగోలు, వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు, చీమకుర్తి మండల వ్యవసాయ అధికారి డి.వి.భాస్కర్, విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయసహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పుల్లలచెరువు మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకలు శోభాయమానంగా సాగాయి. ఉదయం అధికారులు కలిసి రాజ్యాంగా పీటిక శిలాఫలకాన్ని ఆవిష్కరించడం ద్వారా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీవో బాలునాయక్, ఎంపీడీవో వి.సంజీవరావు, డిప్యూటీ ఎంపీడీవో హనుమంతరావు, విద్యాశాఖ అధికారులు భాస్కరరావు, ఇందిరా ప్రసాద్, ఎపివో మోషే, ఎఓ మరియదాసు, ఉపాధిహామీ సిబ్బంది, కేజీబీవీ సాధన పాఠశాలల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు భారీగా పాల్గొన్నారు.

## ముప్పాళ్ళపాడులో రాజ్యాంగ దినోత్సవం



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ళపాడు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా దళిత బహుజనులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి పల్లి ఎంపీటీసీ సభ్యులు పాపబత్తిని నాగేశ్వరరావు, పెరుమాళ్ళ బాల చెన్నయ్య, కొటికల బాలబాదుర్ల పాల్గొని మాట్లాడారు. అనంతరం రాజ్యాంగ పీఠకను మహిళలతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దమ్ము శ్రీనివా సులు, నందికోల తిరుపాలు, కొటికల చిన బాదుర్ల, కొటికల వెలుగొండయ్య, కొటికల చెన్న కృష్ణయ్య, కటికల విజయ్, ఆనందం, వేము వెంకయ్య, కొటికల లింగయ్య శెట్టి, ఇజ్రాయిల్, పెరుమాళ్ళ బాలచంద్ర, రవి, కొటికల జయమ్మ, బడుగు పేరమ్మ, కొటికల శాంతమ్మ,కొటికల శ్రావణి, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## స్వర్గీయ ప్రగడ కోటయ్యకు ఘన నివాళులు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చేనేత ఉద్యమ సూర్యుడు ప్రజా బంధు రాజ్యసభ మాజీ సభ్యులు స్వర్గీయ శ్రీ ప్రగడ కోటయ్య 30వ వర్ధంతి సందర్భంగా చీమకుర్తి చేనేత సొసైటీ ప్రాంగణంలోని శ్రీ ప్రగడ కోటయ్య విగ్రహానికి చీమకుర్తి మున్సిపల్ ఛైర్పర్సన్ గోపరపు రాజ్యలక్ష్మి పూర్ణచంద్రరావు, చీమకుర్తి పద్మశాలి సేవా సంఘం సభ్యులు మర్రి లక్ష్మీనారాయణ, గుద్దంటి మంగమ్మ , దోమల పుల్లయ్య, నలమోలు హరిప్రసాద్, దొంతు వెంకట్రావు, దొంతు సోమయ్య, అవ్వారు ఆదినారాయణ, గుద్దంటి శ్రీనివాసరావు, నూకల రాఘవ, పులిపాటి సాంబశివరావు, పుత్తూరి రామారావు,దొంతు చలం, దొంతు శ్రీనివాసరావు, కోట కిషోర్, దొంతుసుబ్బారాయుడు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ ప్రగడ కోటయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం చీమకుర్తి పట్టణంలోని వీవర్స్ కాలనీ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు రోగులకు మరియు బాలింతలకు పండ్లు బ్రెడ్లు పాలు పంపిణీ చేయడం జరిగింది.

## బహిరంగంగా మద్యం తాగిన వారికి జరిమానా

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలో పలు గ్రామాల్లో స్థానిక ఎస్సై సింగంశెట్టి మల్లికార్జునరావు సిబ్బందితో బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగుతున్న 9 మందిని దాడి చేసి పట్టుకొని దర్శి కోర్టుకు హాజరపరచగా దర్శి కోర్టు వారికి ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా వేయడం జరిగిందని ఎస్ఐ సింగంశెట్టి మల్లికార్జునరావు తెలిపారు.

# అధిష్టానం నిర్ణయం మేరకు పోటీ: మాజీ ఎమ్మెల్యే కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో అధిష్టాన నిర్ణయం మేరకు జిల్లా నుంచి పోటీ చేయడం జరుగుతుందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు తెలిపారు. బుధవారం కనిగిరిలో ఆయన నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా నుంచే ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరుగుతుంది తప్ప ఇతర జిల్లాల నుంచి పోటీ చేయనన్నారు. కనిగిరిలో కార్యాలయం ఏర్పాటు చేసుకొని కార్యకర్తలకు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు .వచ్చే ఎన్నికల్లో వైసిపి విజయం సాధించి అధికారంలోకి వచ్చేందుకు శక్తి వంచన లేకుండా తాను కృషి చేయడం జరుగుతుందన్నారు. కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామం అయినప్పటికీ వెనుకబడిన నాలుగు నియోజకవర్గాలను మాత్రమే మార్కాపురం జిల్లాగా చేయడం వల్ల నష్టం తప్ప ప్రయోజనం ఏమీ ఉండదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి అవటం ఈ తరం వాళ్లు చూడలేరని అన్నారు. మార్కాపురం జిల్లాలోని నియోజకవర్గాలు ఆర్థికంగా, పారిశ్రామికంగా, రెవెన్యూ పరంగా అభివృద్ధి చెందలేదని నీటి సౌకర్యం కూడా లేదని అలాంటప్పుడు అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందన్నారు. ఆదాయ వనరులు ఉన్న నియోజకవర్గాలు ప్రకాశంలోకి, వెనుకబడిన ఆదాయ వనరులు లేని నియోజకవర్గాలు మార్కాపురంలోకి కేటాయించడం నష్టదాయకమన్నారు. గతంలో నిమ్జ్ అలాగే ఉండిపోయిందని, ఎం ఎస్ ఎం ఈ పార్కులు కూడా అంతేనని అన్నారు. అధికారం ఉందని ఇష్టం వచ్చినట్లు చంద్రబాబు జిల్లాల విభజనకు ఆమోదం తెలిపారని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రయోజనం కలిగేలా ఆలోచించలేదు అన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలను మంజూరు చేయించి నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు. కొత్త కాలేజీలను మంజూరు చేయించకపోగా ఉన్న వాటిని ప్రైవేటు పరం చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నించడం పేద విద్యార్థులను వైద్య విద్యకు దూరం చేయడమేనన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.



## రాజ్యాంగ అవతరణ దినోత్సవం

కంభం, మేజర్‌న్యూస్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం తహసిల్దార్ నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. తహసిల్దార్ మాట్లాడుతూ రాజ్యాంగం భారతదేశ ప్రజలకు అందించిన ప్రాథమిక హక్కులు, విధులు సమానత్వం న్యాయం స్వేచ్ఛ వంటి విలువలను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి మీద ఉందని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ సందర్భంగా రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ ప్రజాస్వామ్య పద్ధతులను బలపరుస్తూ సామాజిక న్యాయం సమానత్వం కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వోలు, వీఆర్ఏలు, పలువురు పాల్గొన్నారు.



కనిగిరిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి టీడీపి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో ఎలాంటి వివక్షకు తావు లేకుండా అందరికీ అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయి అంటే అది రాజ్యాంగం గొప్పతనం అన్నారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన పవిత్ర గ్రంథం మన రాజ్యాంగం ఈ గొప్ప రాజ్యాంగం ఆమోదం పొంది నేటికి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, కొలిపర్తి మారుతీ కుమార్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు జంషీర్, మాజీ కోఆప్షన్ షేక్ షరీఫ్, రోషన్ సంధాని, బుల్లా బాలబాబు, కరణం అరుణ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత షాపులు నిర్మాణం తర్వాతే షాపులు తొలగించండి



బాపట్ల , మేజర్‌న్యూస్: సూర్యలంక సముద్ర తీరం వద్ద శాశ్వత షాపులు నిర్మించి షాపులు ప్రస్తుతం ఉన్న వారికి కేటాయించిన తర్వాతే అభివృద్ధికి అడ్డంగా ఉన్న షాపులను తొలగించాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ బుధవారం తెలిపారు. సూర్యలంక సముద్ర తీరం వద్ద గల దుకాణాలు తొలగింపుతో జీవనోపాధి కోల్పోతున్న వ్యాపారస్తుల సమస్యలను స్వయంగా సూర్యలంక వెళ్లి అడిగి తెలుసుకున్నారు.వారు తెలిపిన సమస్యలను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి షాపుల వారి తరుపున వినతి పత్రం అందజేశారు. వారి సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం అన్నం సతీష్ కలెక్టర్ తో మాట్లాడుతూ సూర్యలంక సముద్రతీరం వద్ద షాపుల వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలన్నారు. ప్రస్తుతం ఉన్న షాపులను తొలగించకుండా నూతనంగా నిర్మాణాలు చేపట్టి ప్రస్తుతం వ్యాపారాలు చేసుకునే వారికి నూతన షాపులు కేటాయించిన తర్వాతే ప్రస్తుతం ఉన్న షాపులను తొలగించుకోవాలన్నారు.ప్రస్తుతం పంచాయితీకి ఏ విధంగా అయితే అద్దెలు చెల్లిస్తున్నారో అదే రీతిలో నూతన షాపులకు కూడా అద్దెలు కేటాయించి వారికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. షాపుల వారి పూర్తి వివరాలను సేకరించుకునేందుకు స్థానికంగా ఉన్న సమస్యలను పూర్తిగా తెలుసుకునే విధంగా ఒక కమిటీని నియమించి కమిటీ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. . సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కమిటీని వేసి పరిస్థితులు పూర్తిగా తెలుసుకొని వ్యాపారులకు నష్టం కలగకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

## రొయ్యల చెరువుల అనుమతుల పరిశీలన



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని అమ్మనబ్రోలు గ్రామంలోని రొయ్యల చెరువుల అనుమతులను మత్స్యశాఖ అధికారులు పరిశీలించారు. గ్రామంలో రొయ్యల చెరువులు ఉన్నప్పటికీ, కొన్ని పంటభూముల సమీపంలో ఉన్నాయి. దీనితోపాటు రొయ్యల చెరువుల నుంచి వస్తున్న వ్యర్థాలు నేరుగా గుండ్లకమ్మ నదిలోని వదులుతున్నారు. దీనిపై గ్రామస్థుల ఫిర్యాదు మేరకు అధికారులు పరిశీలించారు. ఈ నేపథ్యంలో అధికారుల వెంట టీడీపీ మండల అధ్యక్షుడు తేళ్ల మనోజ్ కుమార్, నాయకులు ఇంటూరి శ్రీనివాసరావు, ఈదర వెంకటకృష్ణారావు నన్నపనేని వెంకటేశ్వరరావు, ఈదర అమర్నాథ్ తదితరులు ఇక్కడి పరిస్థితిని అధికా రులకు వివరించారు. ఐదు గ్రామాలకు ఇక్కడి నుంచే తాగునీరు వెళుతుందని, ఆ నీటిని రొయ్యల వ్యర్థాలు కలుషితం చేస్తున్నాయని వారు పేర్కొన్నారు. దీనిపై దివంగత నేత ముప్పవరపు. వీరయ్యచౌదరి కూడా పోరాటం చేశారని, ఈ పోరాటమే ఆయన హత్యకు దారి తీసిందన్నారు. ఆయన భౌతికంగా లేకపోయినా ఆయన చేసిన పోరాటాన్ని ఆపబోమన్నారు. ఇక అధికారులు మత్స్య శాఖ జేడీ, ఏడీలు చెరవులను పరిశీలించారు. తహసీల్దార్ ప్రవీణ్కుమారులు చెరువులను పరిశీలించారు. నిబంధనల ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

## మహెూన్నత వ్యక్తి మాగుంట సుబ్బరామిరెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ మాజీ సభ్యులు మాగుంట సుబ్బరామిరెడ్డి 78వ జయంతి సందర్భంగా టీడీపి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఒంగోలు పార్లమెంట్ అభివృద్ధికి యెనలేని సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, కొలిపర్తి మారుతీ కుమార్, మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ అహ్మద్, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు జంషీర్, మాజీ కోఆప్షన్ షేక్ షరీఫ్, గుడిపాటి ఖాదర్, రోషన్ సంధాని ,బుల్లా బాలబాబు, కరణం అరుణ, వాజిదా, తులసి, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలి

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు రైతులు పండించిన పంటను అమ్ముకోవాలని భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు అన్నారు.భట్టిప్రోలు మండలం సూరేపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దారు ఎమ్ శ్రీనివాసరావు,మండల వ్యవసాయ అధికారి బి.బ్రహ్మారెడ్డిలు బుధవారం సాయంత్రం పరిశీలించారు.ఈ మేరకు కొనుగోలు కేంద్రంలోని మాయిశ్చరీ మీటరు పనితీరుని గురించి ఆరా తీశారు. ధాన్యం కొనుగోలు లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా వ్యవహరించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ఈ సందర్భంగా వారు రైతులకు గిట్టుబాటు ధరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని,ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తహశీల్దారు శాంత లక్ష్మి,వ్యవసాయ మరియు ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బంది హాజరయ్యారు.



## అంగన్వాడీ రికార్డులు నిర్వహణ సక్రమంగా ఉండాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని గురవాజిపేట 1వ అంగనవాడి కేంద్రం నందు సెక్టార్ సమావేశం ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవీఎస్ పార్వతి అధ్యక్షతన జరిగినది. మొదట 'భారత రాజ్యాంగ దినోత్సవం' సందర్భంగా రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సూపర్ వైజర్ పార్వతి మాట్లాడుతూ ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం లబ్ధిదారుల నమోదు, ఆయుష్మాన్ భారత్ హెల్త్ డిజిటల్ అకౌంట్ ను పూర్తి చేయాలని, అంగనవాడికేంద్రాలలోని మంచి నీటిని కనిగిరి ఆర్డబ్ల్యూఎస్ వారిచే పరీక్షించుటలో సహకరించాలని, పిల్లల బరువులను సక్రమంగా తీసి నమోదు చేయాలని, ప్రీస్కూల్ పిల్లల భోజన విషయంలో జాగ్రత్త వహించాలని, వారిని ఇంటికి పంపే విషయంలో జాగ్రత్తలు, కార్యకర్తల విధులను గురించి తెలియజేశారు. నివేదికలను పరిశీలించి పూర్తి చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## 'రాజ్యాంగం భారతదేశ సర్వోత్కృష్ట చట్టం'

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగులప్పలపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి రాజ్యాంగ నిర్మాణానికి కృషి చేసిన నేతలందరికీ నివాళులర్పించారు. భారత రాజ్యాంగ పీఠికను సామూహికంగా పఠించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ న్యాయం - స్వేచ్ఛ - సమానత్వం - సౌభ్రాతృత్వం అనే ముల్యాలపై నిర్మించబడ్డ మహత్తర గ్రంథమే మన భారత రాజ్యాంగం అని, ఈ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, మన అందరం పౌరులుగా మన హక్కులను తెలుసుకుంటూ, మన కర్తవ్యాలను నిబద్ధతతో నిర్వర్తించాలనే సంకల్పం చేసుకోవాలన్నారు. అంబేద్కర్ ప్రజాస్వామ్య విలువలను కాపాడి, బలపరచే దిశగా ప్రతి అడుగు వేయడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం పాలనాధికారి యు.ఎం.దక్షిణామూర్తి, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కెజిబివిలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలను బుధవారం సిఎస్‌పురం కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు ప్రిన్సిపాల్ షేక్ రేష్మ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి కెజిబివి సిబ్బంది నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారత రాజ్యాంగం వలన స్వతంత్ర జీవనం సాగిస్తున్నట్లు దేశాభివృద్ధిలో రాజ్యాంగం కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్ రేష్మ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## నాలుగు లేబర్ కోడ్‌లు అమలు వెంటనే ఆపాలి

**ఏ.ఐ.టి.యు.సి జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ డిమాండ్**

కనిగిరి, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన నాలుగు నూతన లేబర్ కోడ్లను వెంటనే ఆపాలని గతంలో ఉన్న కార్మిక చట్టాలను అమలు చేయాలని ఏఐటీసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ డిమాండ్ చేశారు. బుధవారం కనిగిరిలోని ఒంగోలు బస్టాండు నందుగల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మికులు తమ హక్కుల పరిరక్షణ కోసం సాధించుకున్న చట్టాలను అలాగే స్వాతంత్రం సిద్ధించిన తరువాత రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు చేసుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ కార్మికులు ఐక్యతగా ఏర్పాటు చేసుకున్న యూనియన్లకు విఘాతం కలిగిస్తూ కేంద్రంలో పరిపాలన చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలం నుంచి దాదాపు 8 సార్వత్రిక సమ్మెలు కార్మిక సంఘాలు చేసినప్పటికీ ఏమాత్రం లెక్క చేయక కార్మిక వర్గాల హక్కులను కాల రాస్తూ నిన్నటి నుంచి అమలులోకి తీసుకొచ్చి నా నాలుగు కోడ్లను అమలుకు ఉత్తర్వులు జారీ చేయటం చాలా బాధాకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జిపి రామారావు, డిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐటియుసి నాయకులు షేక్ గులాం హుస్సేన్, షేక్ నాసర్వలి, షేక్ కాసింపీరా, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాల్రెడ్డి, నాయకులు పుట్ట సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పవన్ కళ్యాణ్, సయ్యద్ ఇఫ్రాజ్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు అశోక్, కోటయ్య, యూనియన్ నాయకులు జి కిరణ్, రత్తయ్య, శేషయ్య చింతగుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.




## మణికంఠ జ్యువెలర్స్ అధినేత అరెస్టు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం చావలి గ్రామంలో మణికంఠ జ్యువెలర్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ పేరుతో షాపును ప్రారంభించి పరిసర ప్రాంతాల నుంచి బంగారం కుదువ పెట్టుకోవడంతోపాటు ఫిక్స్ డిపాజిట్లు రూపంలో డబ్బు వసూలు చేసి పరారైన నిందితుడు కొల్లూరు ఉదయ్ వెంకటేశ్వరరావును అరెస్ట్ చేసి బుధవారం కోర్టులో హాజరు పరిచినట్లు వేమూరు సీఐ పసుపులేటి వీరాంజనేయులు తెలిపారు. నిందితుడు ఉదయ్ వెంకటేశ్వరరావు తాను కుదువ పెట్టుకున్న బంగారాన్ని తెనాలిలోని బంగారం షాపుల్లో కుదువ పెట్టగా కొంతమేర రికవరీ చేయడం జరిగిందని వివరించారు. న్యాయస్థానం అనుమతి కోరి తిరిగి నిందితుడిని కస్టడీకి తీసుకు ని మిగిలిన బంగారం ఆచూకీ తీసుకోవటం జరుగుతుందని ఆయన వివరించారు,.

# స్వేచ్ఛ, సమానత్వంతో ముందుకు సాగాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**



జాతీయ ఐక్యత, సమగ్రతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని విద్యార్థులు, ప్రజల్లోనూ పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. విద్యార్థులు, సభికులతో భారత రాజ్యాంగ పీఠిక ను కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అభివృద్ధి చెందుతున్న దేశం నడపడానికి రాజ్యాంగం ఎంతో కీలకమని కలెక్టర్ చెప్పారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు, అధికారాలతోనే ప్రజలు సుభిక్షంగా ఉండేలా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయని వివరించారు. ప్రజలు సంతోషం, స్వేచ్ఛగా జీవించడానికి ప్రాథమిక హక్కులను రాజ్యాంగం కల్పించిందన్నారు. ఇతర దేశాలతో పోలిస్తే అతిపెద్ద రాజ్యాంగం కలిగిఉన్న భిన్నమైనది మన భారతదేశం అని వివరించారు. స్వేచ్ఛ, సమానత్వంతో ప్రతి పౌరుడు ముందుకు సాగాలన్నారు. రాజధాని అమరావతిలో జరుగుతున్న మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొనడం సంతోషాదాయకమన్నారు. రాజశేఖర్ అనే విద్యార్థి ప్రొటెం స్పీకర్ గా వ్యవహరించడానికి ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. విద్యార్థి దశలో కర్ణాటక రాష్ట్రంలో జిల్లా స్థాయి మాక్ పార్లమెంట్ కు నేను ఎంపికయ్యానని తన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలన్నారు. సామాజిక స్పృహ, అవగాహన కలిగి ఉండాల ఓన్నారు. తోటి విద్యార్థులకు రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. రాజ్యాంగం విలువలను గుర్తించి పాటించడం శుభ పరిణామమని జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం తెలిపారు. విద్యార్థులంతా దేశానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి డాక్టర్ అంబేద్కర్ విశేషంగా కృషి చేశారన్నారు. ఆయన రచించిన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందన్నారు.

## కట్నం తీసుకున్నా ఇచ్చిన నేరమే: మున్సిపల్ ఛైర్మన్




కనిగిరి, మేజర్‌న్యూస్: కట్నం తీసుకున్న ఇచ్చిన నేరమేనని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. వరకట్న వ్యతిరేక దినోత్సవం, న్యాయ దినోత్సవము, రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ నేతృత్వంలో కనిగిరి పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల నందు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం గొప్ప గ్రంథమని రాజ్యాంగ ముఖ్య ఉద్దేశం సమానత్తమని ప్రజలందరికీ సమన్వయకులు కల్పించాలన్నారు. న్యాయవాది పాశం పిచ్చయ్య వరకట్నం నిషేధ చట్టం 1961 పై అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ షాహిద్ న్యాయాన్ని గెలిపించడానికే చట్టాలు ఉన్నాయని అన్నారు. చట్టాలను ప్రతిఒక్కరు తెలుసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం రాజ్యాంగ ప్రవేశక చదివి రాజ్యాంగ పరిరక్షణ కొరకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతునిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేర్చకోవాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: సమాజంలో ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలు కనుగొనంగా నడుచుకుంటూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పేటేరు గ్రామ సర్పంచ్ కనపర్తి వసుమతి అన్నారు. బుధవారం రాజ్యాంగ ఆమోద దినోత్సవ పురస్కరించుకొని పంచాయితీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సర్పంచ్ వసుమతి మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి కొరకు రాజ్యాంగం రచించి భారత పౌరుల ఔనత్యాన్ని ఇతర దేశాలకు చాటి చెప్పారని అన్నారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ రవిబాబు మాట్లాడుతూ ప్రపంచ మేధావి రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపించిన మార్గంలో నడుస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిఓపిఆర్డి ప్రసాదు కనపర్తి రవికిరణ్ పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బుక్ హౌస్ మేనేజరు లక్ష్మయ్యకు మాతృ వియోగం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఒమ్మెవరం గ్రామినికి చెందిన విజయవాడ ప్రజాశక్తి బుక్ హౌస్ మేనేజరు కొమ్మాలపాటి లక్ష్మయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కారుసాల సుబ్బరావమ్మలకు మాతృ వియోగం కలిగింది వారి తల్లి కొమ్మాలపాటి రామనాథం (85)వయస్సు రీత్యా అనారోగ్యంతో గత మూడురోజుల నుండి కోమాలోకి వెళ్ళింది కొనఊపిరితో కొట్టుమిట్టాడుతూ బుధవారం మృతి చెందింది. ఆమె గతంలో కమ్యూనిస్టు ఉద్యమాల్లో చురకైన పాత్రపోషించింది. ఆమె స్ఫూర్తితో ఆమె కుమారుడు లక్ష్మయ్య, కుమార్తె సుబ్బరావమ్మ సిపిఎం పార్టీ పూర్తికాలం ఉద్యమాల్లోకి వచ్చామని తెలిపారు. ఆమె అల్లుడు కారుసాల శ్రీనివాసరావు కూడ సిపిఎంలో పూర్తికాలం పనిచేస్తున్నారు. ఆమె కోమాలో ఉన్నప్పుడు ఒమ్మెవరం గ్రామంలో పలువురు నాయకులు సందర్శించి పరామర్శించి కుటంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వారిలో సిఐటియు రాష్ట్ర ప్రదానకార్యదర్శి సిహెచ్ నరసింహరావు, అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, కోశాధికారి కెఆర్ ఆర్ మూర్తి, సిపిఎం సీనియర్ నాయకులు వై. సిద్దయ్య, పూనాటి ఆంజనేయులు, సిపిఎం జిల్లాకార్యదర్శి ఎస్కె మాబు, సిఐటియు జిల్లాకార్యదర్శి రమేష్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లాకార్యదర్శి ఈదర అన్నపూర్ణ, అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అద్యక్షరాలు జి.బేబి, ఉపాద్యక్షరాలు చంద్రావతి, కె.బేబిరాణి తదితరులు ఉన్నారు. బుధవారం మృతి చెందినట్లు సమాచారం తెలియడంతో మాజీ ఎంఎల్‌సి లక్ష్మణరావు తమ సంతాపాన్ని తెలిపారు. అదేవిదంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం నాయకులు, పలువురు రామనాథం మృతదేహన్ని సందర్శించి పలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. వారిలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి అనిల్, కొండారెడ్డి, గంగయ్య, కల్పన, తదితరులు ఉన్నారు. అంత్యక్రియలు గురువారం నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.



## ప్రగడ కోటయ్యకు నివాళులర్పించిన మాజీ సర్పంచ్ చుండూరు వాసు

చీరాల, మేజర్‌న్యూస్: ప్రజాబంధు ప్రగడ కోటయ్య 30 వ వర్ధంతి సందర్భంగా బుధవారం చీరాల పట్టణంలో గల ప్రగాఢ కోటయ్య కాంస్య విగ్రహానికి కొత్తపేట మాజీ సర్పంచ్ చుండూరు వాసు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రగడ కోటయ్య చేసిన పలు సేవలను అయన కొనియాడారు.

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం




పంగులూరు, మేజర్‌న్యూస్: ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించి, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వంతో జీవించేలా భారత రాజ్యాంగం లిఖించారని మండల తాసిల్దార్ పోపూరి సింగారావు అన్నారు. మండలములోని బూదవాడ గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాబు రాజేంద్రప్రసాద్ , బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘురామయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.స్వరూపరాణి మాట్లాడుచూ బ్రిటిష్ వారి పాలనలో కోల్పో యిన స్వేచ్ఛ, భావ ప్రకటనలు రాజ్యాంగం ద్వారా మనకు కల్పించబడినవని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానో టపాధ్యాయులు పి.రఘురామయ్య గారు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ కె.స్వరూపరాణి, తహసిల్దార్ పి.సింగారావు , డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్ , గ్రామ నాయకులు కె.సుబ్బారెడ్డి , శ్రీనివాసరెడ్డి పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.